

నిర్భయమైన కార్తు నిజంకోసం

నేటిధాత్రి

22ND ANNIVERSARY వసంతాల ఆవిర్భావోత్సవం 2004-2026

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 05-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 191 రూ॥ 6.00



నేటిధాత్రి చెప్పిందే నిజమైంది...

అధికారులే అసలు దొంగలని "సిబిసిఐడి"తేల్చింది!!















మిల్లర్లను ఊబిలోకి దించారు...అధికారులు కుబేరులయ్యారు!

- జీతాలకు తక్కువ.. లంచాలకు ఎక్కువయ్యారు?
- జీతం ఇలా వచ్చి అలా వెళ్ళిపోతుంది..
- లంచం మాత్రం నెలంతా జేబునింపుతూనే వుంటుంది!
- గత పది సంవత్సరాలనుండి నేటిధాత్రి రాస్తూనే వుంది!
- అధికారుల అవినీతే ఎప్పుడో మిల్లర్ల కొంప ముంచుతుందని కూడా నేటిధాత్రి చెప్పింది?
- మిల్లర్ల అక్రమ సంపాదన కన్నా అధికారుల అవినీతి సంపాదన ఎక్కువ?
- తెలంగాణ వ్యాప్తంగా వున్న మిల్లర్ల ను చెడగొట్టిందే అధికారులు?
- దగ్గరుండి అక్రమాలను ప్రోత్సహించిందే అధికారులు?
- నేటిధాత్రి ఎంత చెప్పినా అప్పుడు మిల్లర్లు పెడ చెవిన పెట్టారు!
- తమ దాక వచ్చేసరికి అధికారుల బాగోతం ఇప్పుడు బైట పెడుతున్నారు!
- అయినా మిల్లర్లు అమాయకులు కాదు.. అధికారులు సుద్ద పూసలు అసలే కాదు!
- ఇద్దరు కలిసి ఖజానా లూటి చేస్తూ వస్తున్నారు!
- ఒక్కో మిల్లర్ వందల కోట్లు సంపాదించుకున్నారు!
- అధికారులు అంతకు మించి లంచాలు తిన్నారు!
- ప్రభుత్వానికి చెందాల్సిన సొమ్ము అప్పనంగా మింగి కూర్చున్నారు!

హైదరాబాద్, నేటిధాత్రి:

ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టుకోలేడని సామెత చెప్పుకునేవారు. ఆ సంగతిని నేటిధాత్రి అనేక సార్లు చెప్పింది. సివిల్‌సప్లై జరిగే అవినీతి అక్రమాలలో అధికారుల పాత్రే ఎక్కువ అని అనేక కథనాలు రాసింది. అప్పుడు అధికారులే దగ్గరుండి కొంత మంది మిల్లర్ల చేత కేసులు వేయించారు. నేటిధాత్రి వార్తలు రాయకుండా కోర్టుల ద్వారా అనుమతులు తెచ్చుకున్నారు. కాని పాపం పండే సమయం ఎప్పుడైనా వస్తుంది. నిజం నిలకడ మీద తేలుతుందన్నట్లు అధికారుల పాత్ర వెలుగులోకి వచ్చింది. సిఐడి విచారణల్లో అనేక వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. అయితే ఈ సంగతిని పూస గుచ్చినట్లు నేటిధాత్రి గత పదేళ్లుగా చెబుతూనే వుంది. గత పాలకులు పట్టించుకోలేదు. ఉన్నతాధికారులు కళ్లు మూసుకున్నారు. కింది స్థాయి నుంచి పై స్థాయి దాకా అదికారులు, మిల్లర్లు దోచుకుతింటున్నారంటే ఎవరూ వినిపించుకోలేదు. ప్రభుత్వం వచ్చిన తర్వాతనైనా స్పందించకపోతుందా? అనే ఆశతో అవినీతి ఆగకుండాపోతుందన్న నమ్మకంతో నేటిధాత్రి అక్రమార్కులను వదిలిపెట్టలేదు. కేసులకు వెరవలేదు. నిజాన్ని నిగ్గు తేల్చే పని ఆపలేదు. ఎంత ఒత్తిడి వున్నా, బెదిరింపులు ఎదురైనా, హెచ్చరికలు ఎంత మందినా ధైర్యంగా నేటిధాత్రి తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ వచ్చింది. మొత్తానికి అక్రమాలు చేసిన వారి, అవినీతికి పాల్పడిన వారి పాపం పండే సమయం ఆసన్నమైంది. సిఐడి విచారణలో అనేక నిఘూఢ వాస్తవాలు వెలుగు చేస్తున్నాయి. నేటిధాత్రి చెప్పిన సంగతులే అక్షరసత్యాలౌతున్నాయి. అయితే కొంత మిల్లర్లు ఒకప్పుడు నీతిగా ,న్యాయంగానే వుండేవారు. కాని తెలంగాణలో సాగు సంపద పెరుగడంతో అప్పటికే మిల్లింగ్ రంగంలో పాతుకుపోయి, అక్రమాలకు అలవాటు పడిన మిల్లర్లు జడలు విప్పారు. అదికారులతో కుమ్మక్కై ఇష్టారాజ్యం సాగించారు. వ్యాపార సామ్రాజ్యం స్థాపించుకున్నారు. అదికారులు గుప్పిట్లో పెట్టుకున్నారు. అక్రమాలు చేయడంలో వేగం పెంచారు. వాటిని చూసిన మరి కొంత మంది మిల్లింగ్ వ్యాపారంలోకి రావడం మొదలు పెట్టారు. అలా వచ్చిన వారిని ఊబిలోకి దింపిందే అదికారులు. అలా మిల్లర్లకు ఆదిలోనే అక్రమాలు ఎలా చేయాలో నేర్పించారు. సంతర్పణలు అదికారులకు ఎంత ఇవ్వాలో, ఎలా ఇవ్వాలో కూడా చెప్పుకుంటూ వచ్చారు. ఆఖరుకు మిల్లర్లకంటే అదికారులే కుబేరులయ్యారు. జీతాల గురించి అధికారులు మర్చిపోయారు. నెల నెల అకౌంట్‌లో జీతాలు పడుతున్నాయా? కూడా చూసుకునేంత తీరిక లేకుండా లంచాల సంపాదనకు ఎగబడ్డారు. జీతాలు గొర్ర తోక అయితే, లంచాలు బర్రె తోకంత పెరిగాయి. సహజంగా ఉద్యోగులకు జీతం ఇలా వచ్చి అలా వెళ్లిపోతుంది. కాని లంచం అలా కాదు. జీడి పాకంలా సాగుతూనే వుంటుంది. నెలంతా అదికారుల జేబు నింపుతుంది. అయితే ఆదిలోనే సివిల్ సప్లైలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిని పసిగట్టిన నేటిధాత్రి మిల్లర్లను హెచ్చరించింది. కాని వాళ్లు పెడ చెవిన పెట్టారు. ఎప్పటికైనా మునిగేది మిల్లర్లే...ముంచేది మళ్లీ అదికారులే అన్న సంగతిని కూడా నేటిధాత్రి చెప్పడం జరిగింది. అయినా మిల్లర్లు వినపించుకోలేదు. ఇంత కాలానికి ప్రభుత్వం సిరియస్‌గా దృష్టి పెట్టింది. సిఐడిని రంగంలోకి దింపింది. అయితే ఇంత కాలం మిల్లర్లే దొంగలు అని అనుకున్న ప్రభుత్వం కూడా ఇప్పుడు అధికారులే అసలు దోషులు అని తేల్చేసే పనిలో పడింది. సిఐడిని రంగంలోకి దింపింది. మిల్లర్లను చెడగొట్టిందే అదికారులు అనే విషయం తేట తెల్లమౌతోంది. మిల్లర్లను దగ్గరుండి అక్రమాలకు ప్రోత్సహించి చేతులు దులుపుకోవడం అలవాటు చేసుకున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా చూసుకుందామనుకున్నారు. కాని మిల్లర్లు ఏ అదికారికి ఎంత ఇచ్చారు? ఎలా ఇచ్చారు? ఎందుకిచ్చారు? ఎప్పుడెప్పుడు ఎలా ఇచ్చారు? అనే వాటిని రాసుకుంటారని అధికారులు ఊహించలేదు. ఇప్పుడు సిఐడి కస్టడీలో వున్న మిల్లర్లు ఆ సంగతులన్నీ బైట పెడుతున్నారు. అయినంత మాత్రానా మిల్లర్లు ఏం అమాయకులు కాదు? అదికారులు అసలే సుద్ద పూసలు కాదు!! బడా మిల్లర్లుగా చెలామణి అవుతున్న వాళ్లు వందల కోట్లు అక్రమంగా సంపాదించుకున్నారు. మిల్లింగ్ రంగంలో 12 రకాలుగా ఆదాయాలు వుంటాయి. నిజాయితీగా అయితే అవి మిల్లర్లకు చెందకూడదు. కాని మిల్లర్లే అన్ని రకాల అవతారాలు ఎత్తి , ఆ పన్నెండు రకాల ఆదాయలు సొంతం చేసుకుంటారు. అక్రమంగా అలా కూడా సంపాదనకు మిల్లర్లు ఎగబడ్డారు. అందుకు కూడా అదికారులు సహాకారం తీసుకుంటారు. వారికి కూడా మిల్లర్లు వాటాలు పంచుతూ ప్రభుత్వసొమ్మును బోంచేస్తూ వచ్చారు. మిల్లర్లు వందలకోట్లు సంపాదిస్తే, అధికారులు అంతకు మించి కూడా లంచాలు తీసుకొని వెనకేసుకున్నారనే వార్తలు కూడా వున్నాయి. అలా సిఐడి దృష్టికి వచ్చిన వాటిలో ఎన్‌ఫోర్స్ మెంటు పాత్ర దగ్గర నుంచి అన్నీ బైట పడుతున్నాయి. నిజానికి ఈటిఎఫ్ అధికారులు సిఎంఆర్ కేటాయింపులో దాన్యం పక్క దారి పట్టకుండా చూడాలి. అందుకోసం జిల్లా స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు డిఎస్ఓ, డిఎం, డిప్యూటీతహసిల్దార్‌లు సివిల్ సప్లై శాఖలో విధులు నిర్వర్తిస్తారు. మిల్లర్ల అక్రమాలను కని పెట్టాల్సిన భాధ్యత ఈ అధికారులకు వుంది. కాని కొంత మంది అ అదికారులు ఇందులో ఏళ్ల తరబడి ఒకే చోట పాతుకుపోయారు. కొంత మంది పదేళ్ల నుంచి పదిహేనేళ్లు కూడా అదే స్థానంలో వుంటూ వచ్చారు. మిల్లర్లకు సహకరిస్తూ అక్రమాలను దగ్గరుండి చేయించారు. అలా సుమారు 6వేల కోట్ల అక్రమాలు జరగొచ్చని అనుకుంటున్నారు? కాని అటు మిల్లర్లు, ఇటు అధికారులు కలిసి ఈ పదేళ్లలో చేసిన అవినీతి లక్ష కోట్లదాకా వుంటుందనే వాదనలు కూడా వున్నాయి. ప్రభుత్వానికి ఎక్కువ బకాయి పడ్డ మిల్లర్లు సుమారు 500 వరకు వుండొచ్చని ఒక అంచనా! వీళ్ల వద్దనే కొన్ని వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో వున్నాయి. కొన్ని అంచనా ప్రకారం బడా మిల్లర్ల వద్ద సుమారు రూ.4వేల కోట్లు అనుకుంటున్నారు. కాని అందకు ఐదారు రెట్లు బకాయిలు వుంటాయన్నది కూడా మిల్లర్లే చెబుతుంటారు. ఈ మిల్లర్లతో కలిసి అదికారులు అక్రమ దందాలకు తెరలేపినట్లు కూడా చెప్పుకుంటున్నారు. సహజంగా డిఫాల్ట్ మిల్లర్ల మిల్లులు సీజ్ చేయాలి. తప్పని పరిస్థితుల్లో కొంత మంది మిల్లర్ల మిల్లులు మూసినసందర్భాలున్నాయి. అయితే మూసేసిన మిల్లులకు, బాకాయిలకు తేడా కొండంత వుండడంతో ఆ మిల్లర్లు మిల్లులు వదులుకున్నారు. కొత్తగా బినామీ పేర్లతోమళ్లీ కొత్త మిల్లులు తెరుచుకున్నారు. మళ్లీ అదే అదికారులు బకాయి మిల్లర్లకు సహకరిస్తూ వస్తున్నారు. గతంలో ఓ బకాయి మిల్లర్ ఏకంగా ఎనమిది మిల్లులు కొత్తగా ఏర్పాటు చేసుకున్నాడన్న సంగతి తెలిసినా ఈటిఎఫ్ అదికారులు చర్యలు తీసుకోలేదన్నది వెలుగులోకి వచ్చింది. ఈ విషయాలను గతంలోనే నేటిధాత్రి రాయడం జరిగింది. ఇప్పుడు సిఐడి విచారణలో తేలింది. ఓ జిల్లాలో కొత్తగా బకాయి దారులకు ఏకంగా 24 మిల్లులు ఏర్పాటు చేసుకున్నట్లు కూడా తేలింది. అలాంటి మిల్లులకు మళ్లీ సిఎం.ఆర్ కేటియించడంతో ధాన్యాన్ని బైట నుంచి బైటనే అమ్ముకున్నట్లు కూడా తెలిసింది. ఇటీవల అరెస్టు అయిన ఓ మిల్లర్ సాల్టెక్స్ యంత్రం వున్నట్లు చెప్పి, అదికారుల సహాకారంలో సిఎంఆర్ కేటాయింపులు పెద్ద ఎత్తున చేయించుకున్నారు. కాని అది సిఐడి రంగంలోకి దిగిందని తెలిసిన వెంటనే యంత్రాన్ని తెచ్చి ఏర్పాటు చేస్తున్నట్లు దొరికిపోయారు. సాల్టెక్స్ యంత్రం లేకపోయినా అదికారుల లంచాలకు అలవాటు సిఎంఆర్ కేటాయిస్తూ వచ్చారు. ఇటీవల ఏసిబి అదికారులకు పట్టుబడిన ఓ అదికారి మూలంగా మిల్లర్లు కొన్ని వందల కోట్లు బకాయిలు పడ్డట్లు లేలింది. ఆ అదికారి ఆస్తులు కూడా వంద కోట్లకు పైగా వున్నట్లు లెక్కలో తేలింది. ఇక్కడ మరో విషమేమింటే మిల్లర్ల నుంచి రాజకీయ పార్టీల నాయకులు పెద్దఎత్తున వసూళ్లు చేసుకుంటారని , రాజకీయ అండదండలతోనే మిల్లర్లు అక్రమాలకు పాల్పడతారనే అనుకునేవారు. కాని ఎక్కడా రాజకీయ నాయకుల పాత్ర కనిపించడం లేదు? కాని మొత్తం మాయ కమ్మేసినట్లుగా అధకారులే కనిపిస్తున్నారు. అవినీతి తిమింగలాలుగా మారి వ్యవస్థను నాశనం చేసినట్లు కనిపిస్తున్నారు.





నిజాన్ని నిర్భయంగా నిష్పక్షపాతంగా నిలకడగా

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



గురువారం 05-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 191 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

కూటమి తుఫాను..

రెక్కలు విరిగిన ఫ్యాను!

జగన్ ఊహలు చెల్లా చెదురు.. ఆలోచనలు అన్ని తలకిందులు!



మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్‌లలో ఎవరికెన్ని..	
మొత్తం	87
ఏకగ్రీవాలు	17
ఎన్నికలు జరిగినవి	70
ఫలితాలు ప్రకటించినవి	69

తెదేపా	జనసేన	భాజపా	వైకాపా	ఇతరులు
59	18	4	3	2

★ చీరాలలో తుపాను కారణంగా కౌంటింగ్‌ను 6వ తేదీకి వాయిదావేశారు.

- అధికారం లో ఉన్నపుడు మూడు రాజధానులు అన్నాడు!
- ఎవరు ఎంత చెప్పినా వినిపించుకోలేదు.
- ఇప్పుడు మావిగన్ అన్నాడు.. మళ్ళీ తనకు తానే ముంచుకున్నాడు!
- చెల్లిని దూరం చేసుకున్నాడు.. అమ్మను కాదనుకున్నాడు!
- 11 సీట్లకు పరిమితమైనా ఓటమి మీద అంతర్మదనం లేదు?
- కూటమి కట్టి కొట్టిన దెబ్బను అంచనా వేసుకోలేక పోయాడు!
- తాను అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలు చేసుకొని గొప్పగా ప్రచారం చేసుకున్నాడు?
- టీడీపీ వాళ్ళను నామినేషన్ వేయకుండా రాజకీయం చేశాడు..
- కాలం గిర్రున తిరిగింది.. కర్మ రిటర్న్స్ అయ్యింది.
- పులి వెందులలోనే పొట్టు పొట్టు ఓడిపోయిది!
- కడప గెలవలేవు పొమ్మంది.
- విజయవాడ జగన్ ను వద్దన్నది.
- గుంటూరు గట్టిగానే ఫ్యాన్ రెక్కలు విరిచేసింది.
- చిత్తూరు చిత్తు చిత్తుగా ఓడించింది.
- కర్నూల్ జగన్ ను కంటికి కనిపించ కుండా చేసింది.
- నెల్లూరు జగన్ కళ్ళలో నెత్తురు చుక్క లేకుండా చేసింది.
- విశాఖపట్నం జగన్ ను సముద్రంలో విసిరేసింది.
- ఉత్తరాంధ్ర జగన్ ను ఉతికి పారేసింది.
- కోస్తా జిల్లాలు కొబ్బరి బొండా చెక్కినట్లు చెక్కే శాయి!
- ప్రకాశం లో జగన్ కు వెలుగు లేకుండా చేశాయి.
- జనసేన ను కూడా దాటకుండా జగన్ ను దరిద్రం వెంటాడింది.

కనీసం జనసేను కూడా దాటకుండా ఈ ఎన్నికల్లో వైసిపి కనుమరుగైంది. జగన్‌ను మరోసారి దరిద్రం వెంటాడింది. మున్సిపల్ , నగర పంచాయితీ ఎన్నికలో ఎకగ్రీవాలు ఏకంగా 17 జరిగాయి. తెలుగుదేశం పార్టీ 59 గెల్చుకున్నాయి. జనసేన 18 మున్సిపాలిటీలు గెల్చుకున్నది. ఆఖరుకు బిజేపి కూడా 4 స్థానాల్లో విజయం సాదించింది. వైసిపి మూడు స్థానాలను దక్కించుకొని ఆఖరులో నిలిచింది. చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు వైసిపి మారింది. తెలుగుదేశం తరుపున పోటీ మేయర్లు లక్షల మెజార్టీలతో గెలవడం విశేషం.

హైదరాబాద్, నేటిధాత్రి:

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బిజేపి కూటమి దెబ్బ వైసిపికి మరోసారి బలంగా తాకింది. నిజం చెప్పాలంటే ఈ దెబ్బ గత సార్వత్రిక ఎన్నికలకు ఏమాత్రం తీసిపోలేదనే చెప్పాలి. మొదటిసారి తగిలిన దెబ్బకే కుదేలైన జగన్, స్థానిక సంస్థల ఎన్నికల దెబ్బకు కోలుకోకుండా అవుతారా? లేదా అనేది చూడాలి. ఏది ఏమైనా ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి తుఫాన్ దాటికి ఫ్యాన్ రెక్కలు ముక్కలు ముక్కలుగా విరిగిపోయాని చెప్పడంలో సందేహం లేదు. గత ఎన్నికల ఫలితాల తర్వాత జగన్‌ఎక్కడికి వెళ్లినాజనం తండోప తండాలుగా వస్తూవుంటే ఫలితాల మీద చాల మంది అనుమానం వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి. కాని ఇవి కూడా ఇప్పుడు పటా పంచెలు అయిపోయాననే చెప్పాలి. జగన్ కాలు తీసీ బైట పెడుతున్నాడంటే చాలు చీమలు పుట్టలనుంచి వచ్చినట్లు జనం బైటకు వచ్చిన దాంట్లో నిజమెంతా? అనేది కూడా తేట తెల్లమైంది. జనం వస్తే చాలు. ఓట్లు పడుతాయన్న నమ్మకం నిజానికి 2014 ఎన్నికల్లోనే జగన్ తెలుసుకోవాలి. కాని ఉమ్మడి రాష్ట్రంలో జగన్ ఓదార్పు యాత్ర చేస్తే జనం వేలల్లో వచ్చేవారు. దానిని కవరేజ్ చేయాలనికి మీడియా కూడా ఎగబడిపోయేది. జగన్ వెంటే నెలల తరబడి తిరిగిన మీడియా చరిత్ర కూడా వుంది. అది ఒట్టి గాలి బుడగ అని 2014 ఎన్నికల్లోనే తేలిపోయింది. అయితే జగన్ మీద ఎక్కడో సానుభూతి, దయ, జాలి వున్న ప్రజలు 2019 ఎన్నికల్లో బాగానే ఆదరించారు. మంచి మెజార్టీ గెలిపించారు. కాని ఏమైంది. ఐదేళ్లలో జగన్ కలలు చెల్లా చెదరైపోయాయి. జగన్ ఆలోచనలు అన్నీ తలకిందులయ్యాయి. 2019లో గెలిచిన తర్వాత మరో పదేళ్లు నేనే అని కూడా జగన్ కలలో విహరించారు. జనం ఎన్నుకున్నది ఎందుకు? అధికారం ఇచ్చింది ఎందుకు అనేది జగన్ మర్చిపోయాడు. తనలో వున్న వికృత ఆలోచనలకు పదును పెట్టాలని చూశాడు. కాని కాలం కలిసి రాలేదు. కరోనా రూపంలో జగన్ ఆశలకు అప్పుడే గండి పడ్డాయి. 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి రాగానే మూడు రాజదానులు అంటూ కొత్త రాగం అందుకున్నారు. అది తప్పు అని అటు మేధావులు, రాజకీయ ప్రత్యర్థులు, సూచించారు. ప్రజలు తిరుగుబాటు చేశారు. జగన్ ఆలోచనలు సరైనవి కాదని హెచ్చరించారు. అయినా జగన్ మూడు రాజధానులు అంటూ తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లు సాగారు. కాని ఏమైంది. మూడు రాజధానులు చేయలేకపోయాడు. విశాఖను రాజధానిగా పరిపాలన సాగించలేకపోయాడు. రాజధాని నిర్మాణానికి అనవసరంగా లక్షల కోట్లు వృదా అంటూ పొంతన లేని సమాధానాలు చెప్పాడు. కాని ఏ ఒక్క రాజధానిని అభివృద్ది చేయలేకపోయాడు. అమరావతి మీద అక్కసు పెంచుకున్నాడు. చంద్రబాబు పేరు చెడగొడదామనుకున్నారు. అమరావతి రాజధాని అయితే చంరిత్రలో చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని భయపడ్డాడు. అలాగే పోలవరం పూర్తి చేయడకుండా ఐదేళ్లు కాలయాపన చేశారు. ఇలా 2014 చంద్రబాబు పాలనలో చేసిన పనులపై కక్ష్య కట్టాడు. కనీసం తన ఆలోచనలు కూడా అమలు చేయలేకపోయాడు. 2024 ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత మూడు రాజధానులను వదిలేసి మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నాడు. అయినా జనం జగన్‌ను మెచ్చలేదు. లేనిపోని ఊహల్లో జగన్ బతుకుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలను ఆగం చేస్తామని మళ్లీ తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి జగన్‌ను బండ కేసి కొట్టారు. జగన్ పాలనా వైపల్యాలే కాదు, కుటుంబ వైఫల్యాలు కూడా కూటమికి బాగా కలిసి వచ్చాయి. తోడబుట్టిన చెల్లెలకే న్యాయం చేయని జగన్, ప్రజలకు న్యాయం చేస్తాడా? అని కూటమి ప్రశ్నిస్తే ప్రజలంతా చప్పట్లు కొట్టినట్లు వుంది. ఈ మున్సిపల్ఎన్నికల ఫలితాలు. కన్న తల్లి మాటను కాదని, ఆమెను దూరం పెట్టిన జగన్ ప్రజలను ఆదరిస్తారా? అంటూ కూటమి చేసిన విమర్శలకు జనం బలం చేకూర్చారు. నిజం చెప్పాలంటే 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వచ్చాక జరిపిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చేసిన అరాచకాలు అన్నీఇన్నీ కావు. ఆయన చేసిన దానితో పోల్చితే ఇప్పుడు కూటమి వల్ల జరిగినవి చాలా తక్కువ. అయినా జగన్ అధికారంలో వున్నప్పుడు చేసిన అక్రమాలను చూస్తూ భరించి, అణిచివేతకు గురైన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అధికారంలో వున్నప్పుడు చేతులు కుట్టుకొని కూర్చుంటారా? మత్తికి మిత్తి, అసలుకు అసలు తీర్చుకోకుండా వుంటారా? ఇప్పుడు జగన్ మొసలికన్నీళ్లు కారిస్తే రాజకీయం ఊరుంటుందా? ఖర్మ రిటర్న్ అనేది కనిపించుకుండా వుంటుందా? కాలం సమాధానం చెప్పకుండా వదిలేస్తుందా? ఇప్పటికైనా జగన్ మారుతాడా? లేదా అన్నది పక్కన పెడితే కూటమి బలం ముందు జగన్ మరోసారి తేలిపోయాడు. ప్రతిపక్షంలో వున్నప్పుడైనా కనీసం జగన్ లేనిపోని తిక్క వేషాలు వేయకుండా వుంటే జనం మెచ్చేవారేమో? కాని మావిగన్ అంటూ చెప్పిన లెక్కలు కూడా తేలిపోవడం ఈ ఎన్నికల్లో తేలిపోయింది. ప్రజలు రాజధాని లేకుండా చేసిన జగన్‌ను మీద మరోసారి పగ తీర్చుకున్నారనే చెప్పాలి. తెలుగుదేశం పార్టీ ఏర్పాటైన నాటినుంచి గత ఎన్నికల్లో చూసిన విజయం చూడలేదు. అలాగే ఈ మున్సిపల్ ఎన్నికల్లో చూసిన విజయాన్ని కూడా తెలుగుదేశం గతంలో చూడలేదు. అంతటి విజయాత్రను సొంతం చేసుకుఒని తెలుగుదేశం ప్రభంజనం కనిపించింది. జగన్‌ను ఏ ఒక్క ఉమ్మడి జిల్లా అక్కున చేర్చుకోలేదు. పులివెందులలోనే వైసిపి పొట్టుపొట్టు ఓడిపోయింది. కడపలో దిమ్మి తిరిగి కళ్లు బైర్లు కమ్మే ఫలితం వైసిసి చూసింది. మావిగన్ అంటూ లేనిపోని లెక్కలు చెప్పిన జగన్‌ను విజయవాడ కూడా వద్దనుకున్నది. గుంటూరులో మాత్రం ప్యాన్ రెక్కలు క్కడికక్కడ ముక్కలయ్యేలా జనం తీర్పిచ్చారు. చిత్తూరులో వైసిపి చిత్తు చిత్తుగా ఓడిపోయింది. కర్నూల్ లో వైసిపి కంటికి కనిపించకుండా పోయింది. నెల్లూరులో వైసిపి నేతల కన్నుల్లో నెత్తురు చుక్క లేకుండా పోయింది. ఉత్తరాంధ్ర ఒక్కమాటలో చెప్పాంటే జగన్‌ను ఉతికి ఉతికి పారేసింది. ఆరేసింది. కోస్తాలు జగన్ ముఖం కూడా చూడన్నది. ప్రకాశంలో కనీసంఉదయం చూడా చూడకుండా చేసింది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నిజానికోసం

22ND ANNIVERSARY


నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

2004-2026



గురువారం 05-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 191 రూ॥ 6.00



నేటిధాత్రి కథనానికి అధికారుల స్పందన!

- ప్రభుత్వ భూముల ఆక్రమణపై తహసీల్దార్ నోటీసులు
- 2 ఎకరాల 11 గుంటల అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాల గుర్తింపు

పటాన్‌చెరు, నేటిధాత్రి:

అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నేటిధాత్రి దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 213లో ఉన్న 2 ఎకరాల 11 గుంటల అసైన్డ్ ప్రభుత్వ భూమిలో వాణిజ్య నిర్మాణాలు చేపట్టడంతోపాటు ప్రైవేటు రోడ్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు.

ఈ వ్యవహారంలో భూమి ఆక్రమణకు పాల్పడినట్లు పేర్కొంటూ మానెమ్మ, ఏరుపాల దర్శన్‌లకు తహసీల్దార్ భూ ఆక్రమణల నిరోధక చట్టం–1905లోని సెక్షన్ 7 ప్రకారం నోటీసులు జారీ చేశారు. ఆక్రమణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. లేదంటే జరిమానా విధించడంతోపాటు భూమి నుంచి తొలగింపు, నిర్మాణాల స్వాధీనం వంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటిధాత్రి కథనంతో ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికార యంత్రాంగంలో కదలిక రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఇదే తరహాలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం

హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ సోదరుల కృషి మరువలేనిదని ముఖ్యమంత్రి కొనియాడారు. ఇతర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని ఆదరించడంలో, నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో యాదవుల పాత్ర కీలకమన్నారు. నగరానికి జాతీయస్థాయిలో మరింత గుర్తింపు తీసుకొచ్చేలా యాదవులు కృషి చేయాలని కోరారు. వారి ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ బాధ్యత తనదని భరోసా ఇచ్చారు.



హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల సహకారం కావాలి

- మూసీ పునరుజ్జీవనం, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డుతో గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతాం
- సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగ హోదా.. రూ.5 కోట్ల నిధులు విడుదల



హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు యాదవుల సంపూర్ణ సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మూసీ పునరుజ్జీవనం, మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులతో హైదరాబాద్‌ను దేశంలోనే ఆదర్శనగరంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సదర్‌కు రాష్ట్ర పండుగ హోదా

గత ప్రభుత్వ హయాంలో అధికారిక గుర్తింపునకు నోచుకోని సదర్ సమ్మేళనానికి తమ ప్రభుత్వం రాష్ట్ర పండుగ హోదా కల్పించిందని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు రూ. 5 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. యాదవుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

కులగణనతో సముచిత ప్రాధాన్యం

కులగణన చేపట్టి దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా నిలిచిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని వర్గాలకు వాటా కల్పించాలన్న లక్ష్యంతో ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. యాదవులకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించామని, ఈశ్వరమ్మ యాదవ్‌కు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాలకమండలి సభ్యురాలిగా అవకాశం కల్పించడంతోపాటు గోశాల బాధ్యతలు అప్పగించామని వివరించారు.

తేజస్వీ యాదవ్‌కు ఘన స్వాగతం

బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన యాదవ ప్రతినిధులు సమ్మేళనంలో పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, ధర్మేంద్ర యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ, ఉత్సవ కమిటీ చైర్మన్ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.

మహేశ్వరం మెడికల్ కాలేజీ దుస్థితిపై హరీశ్ రావు ఆగ్రహం!



- పశువుల కొట్టం కంటే అధ్వానంగా కాలేజీ.. కాబోయే వైద్యుల జీవితాలతో చెలగాటం
- 26 నెలలుగా అద్దె, కరెంటు, నీటి బిల్లులు చెల్లించలేదని ఆరోపణ
- రెండు నెలల్లో అన్ని వసతులున్న భవనానికి మార్చాలని డిమాండ్







ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:

మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కనీస వసతులు కల్పించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంగళ్‌పల్లి వద్ద గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న మెడికల్ విద్యార్థుల ధర్నా శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి క్యామ మల్లేశ్‌తో కలిసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడి నుంచే జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డీఎంఈ వాణీదేవితో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

26 నెలలుగా బిల్లులు చెల్లించలేదని ఆరోపణ

ప్రభుత్వం 2024 ఆగస్టు 1న అద్దెకు తీసుకున్న భవనానికి 26 నెలలుగా అద్దెతోపాటు

08 లో



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు

- రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల ఇళ్లలో పండుగ సంబరాలు
- ఇప్పటికే 2.21 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు.. మరో 1.90 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో
- నాలుగు కార్పొరేషన్లలో హైదరాబాద్ తరహాలో ఇందిరమ్మ టవర్లు

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో ఈ దీపావళి వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే గృహప్రవేశాలు

08 లో

2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ!



- డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలతో ప్రగతికి బాటలు
- పరిశోధనలు ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

08 లో

హైదరాబాద్, నేటిధాత్రి:

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని

రూ.40 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై



యువతి ఆత్మహత్య కేసులో నిందితులకు మేలు చేసేందుకు లంచం డిమాండ్

ఆదిలాబాద్, నేటిధాత్రి:

రూ.40 వేల లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ ఎస్సై రమేష్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఇటీవల జరిగిన యువతి ఆత్మహత్య కేసులో నిందితులను తప్పించేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదుదారులు ఏసీబీని ఆశ్రయించారు. బుధవారం గ్రామ పరిసరాల్లో నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద సెంటరింగ్ బాక్స్ కింద రూ.40 వేలు పెట్టాలని ఎస్సై సూచించారు. దీంతో ఫిర్యాదుదారుడు అక్కడ నగదును ఉంచగా, ఎస్సై ఆ డబ్బు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఎస్సైపై కేసు నమోదు చేసిన అధికారులు కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

మియాపూర్ భూములు పేదలకే.. అమరవీరులకూ ఇండ్లివ్వాలి!

- 550 ఎకరాల్లో పేదలకు 200, అమరవీరులకు 100, ఉద్యమకారులకు మరో 100 ఎకరాలు కేటాయించాలి
- భూములు అమ్మేస్తామంటే ఊరుకునేది లేదు.. 'హిల్ట్' పాలసీపై కేటీఆర్ హెచ్చరిక





హైదరాబాద్, నేటిధాత్రి:

మియాపూర్‌లో సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వానికి దక్కిన 550 ఎకరాల భూములను విక్రయించకుండా ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆ భూముల్లో 200 ఎకరాలు పేదలకు ఇళ్ల నిర్మాణానికి, 100 ఎకరాలు తెలంగాణ అమరవీరులకు, మరో 100 ఎకరాలు ఉద్యమకారులకు కేటాయించాలని సూచించారు. మిగిలిన భూముల్లో పాఠశాలలు, కళాశాలలు నిర్మించాలని కోరారు. అమరవీరులకు ఎక్కడో ఎర్రవల్లిలో కాకుండా మియాపూర్‌లోనే ఇళ్లు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్

08 లో

శేరిలింగంపల్లిలో ప్రభుత్వ భూమిపై కబ్జా యత్నం!

- 4 ఎకరాల 13 గుంటల భూమి ఆక్రమణ వెనుక ఎంపీ బలరాం నాయక్?
- కబ్జాకు సహకరించాలని గతంలో నన్ను కోరారు.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపణ

08 లో

హైదరాబాద్, నేటిధాత్రి:

శేరిలింగంపల్లిలో 4 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమిని బహిరంగంగా

కరువు కార్యాచరణ ఏదీ?

- మేడిగడ్డ మరమ్మతుల ఒత్తిడితోనే తుమ్మిడిహట్టిపై సీఎం ప్రకటనలు!
- కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలి.. 150 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం
- మూడేళ్లలో రెండు పిల్లర్ల మరమ్మతులూ చేయలేకపోయారు.. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి విమర్శలు

08 లో

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మంద సురేష్ నియా మకం



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన మంద సురేష్ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్యాల రాజు నియ మించారు.గతంలో బూత్ అధ్యక్షుడిగా,మండల అధికారి ప్రతినిధిగా, ఎస్సీ మోర్చా మండల అధ్యక్ష డిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయనకు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మంద సురేష్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఏదునూ తుల నిషీధర్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్యాల రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.అలాగే తన నియా మకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎస్సీ మోర్చా బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

రైతులకు డీబీఎం-38 కెనాల్ ద్వారా సాగునీరు అందించాలి

ఎమ్మెల్యే జిల్లా అధికారులు తక్షణమే నీటి విడుదలకు చర్యలు చేపట్టాలి...

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్...



భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని రైతులకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) నుంచి డీబీఎం-38 కాలువ ద్వారా తక్షణమే సాగునీరు అందించాలని సీపీఐ ఎంఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో రైతులు ఎంతో కష్టపడి వరి, పత్తి పంటలను సాగు చేశారని తెలిపారు. ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే కీలక దశలో ఉన్నాయని, ఈ సమయంలో సాగునీరు అందకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పెట్టుబడుల కోసం అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారని, చివరి దశలో నీరు అందక పంటలు నష్టపోతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గారు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత సాగునీటి శాఖ అధికారులతో మాట్లాడి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి డీబీఎం-38 కాలువ ద్వారా అవసరమైన సాగునీటిని విడుదల చేయించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతుల పంటలు ఎండిపోయిన తర్వాత స్పందించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, ఇప్పుడే నీరు అందిస్తేనే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆలస్యం చేయకుండా సాగునీటి సమస్యను పరిష్కరించాలని మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను కోరారు.

మహిళల భద్రత, షీ టీమ్స్ సేవలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన





సూర్యాపేట,నేటిధాత్రి: జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో గల కాకతీయ హైస్కూల్‌లో షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల రక్షణ, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఎస్సై నీలిమ విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా ఆడపిల్లలకు, మహిళలకు పోలీస్ శాఖ అందిస్తున్న రక్షణ, సహాయ సేవల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా షీ టీమ్స్ పనితీరు మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులపై ఎలా ఫిర్యాదు చేయాలి. ఆపద సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే విషయాలను వివరించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా మెలగాలి, వ్యక్తిగత భద్రత విషయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, స్వీయ రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) పద్ధతులను నేర్చుకొని బాలికలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలు కాకుండా, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని హితవు పలికారు.అంతేకాకుండా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తూ, తమకు ఎదురయ్యే అసౌకర్యకరమైన పరిస్థితులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) వల్ల కలిగే ప్రమాదాలు దాని పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా విద్యార్థులకు వివరించారు.బాలికలు భయపడకుండా ధైర్యంగా ఉండాలని, తమ భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపల్ గాలి రమేష్ షీ టీం హెడ్ కానిస్టేబుల్ యాదగిరి మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, మానవ అక్రమ రవాణా ప్రోగ్రాం హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్ రావు, సైబర్ వారియర్స్ కానిస్టేబుల్ సైదులు, హరిబాబు, నాగయ్య, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ కానిస్టేబుల్ యల్లయ్య మరియు సభ్యులు పాల్గొని యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ సంకీర్త్,



భూపాలపల్లి, నేటిధాత్రి: జిల్లాలో పోలీను సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, బుధవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని, సీసీ కెమెరాల పనితీరును, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు



రామడుగు, నేటిధాత్రి: లయన్స్ క్లబ్ గోపాలరావుపేట వారి ఆధ్వర్యంలో ఉదయం 6:30గంటలకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని మార్కెట్ రోడ్ లో డయాబెటిక్ క్యాంపు నిర్వహించినారు. ఈకార్యక్రమంలో తోంభై తొమ్మిది మందికి పరీక్షలు చేయగా ముప్పై మందికి షుగర్ ఉన్నట్లు నిర్ధారణ జరుగగా వారిని డాక్టర్ వద్దకు పంపించడమైనది మరియు బిపి పరీక్షలు కూడా చేయడమైనది. డయబేటిక్ అవగాహన కొరకు కరపత్రములు పంపిణీ చేయడమైనది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లయన్ ఇనుగుర్తి రమేష్, చేపూరి లక్ష్మయ్య పాల్గొనారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ పాకాల మోహన్, కోశాధికారి మూల అనంతరెడ్డి, మైక్రో కేబినెట్ మెంబర్స్ కర్ర శ్యాం సుందర్ రెడ్డి, రాంపల్లి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కర్ర రాజిరెడ్డి, డైరెక్టర్స్ ముదుగంటి సత్యనారాయణరెడ్డి, ముదుగంటి రాజిరెడ్డి, కటుకూరి మల్లేశం, పబ్బతి మల్లారెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, సుద్దాల మల్లేశం, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

మళ్లీ రోడ్డుపైకి దుకాణాల ఆక్రమణలు!



ఫుట్‌పాత్‌లు,రోడ్లపైకి వస్తున్న వ్యాపారులు...

మళ్లీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం...

పరకాల, నేటిధాత్రి: పట్టణంలో రోడ్లు,ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను అరికట్టేందుకు గతంలో మున్సిపాలిటీ అధికారులు చేపట్టిన తొలగింపు చర్యలు కొంతకాలానికే నీరుగారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.రహదారులకు అడ్డుగా ఉన్న మెట్లు,గోడలు,లైటింగ్ బోర్డులను తొలగించినప్పటికీ,కొందరు దుకాణదారులు మళ్లీ క్రమంగా రోడ్లపైకి విస్తరిస్తున్నట్లు కనిపిస్తోంది.దీంతో పాదచారులకు ఇబ్బందులు ఎదురవడంతో పాటు,రహదారులపై వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడి ట్రాఫిక్ సమస్యలు మళ్లీ తలెత్తే అవకాశం ఉందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఆక్రమణల తొలగింపుతోనే సరిపెట్టకుండా,మళ్లీ ఆక్రమణలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.రోడ్లు,ఫుట్‌పాత్‌లు ప్రజల రాకపోకలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈనెల 6న హలో మాదిగ చలో భూపాలపల్లి



భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ ఎఫ్ జిల్లా కమిటీ సమావేశం ఈనెల 6న నిర్వహించడం జరుగుతుంది కావున టేకుమట్ల మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ ఎఫ్ నాయకులు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్.. రామ చందర్ మాదిగ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేకుమట్ల మండలంలోని మాదిగలు చైతన్యవంతులై ఎవరి అండదండలు లేకుండా స్వతంత్రంగా రాజకీయాల వైపు అడుగులు వేస్తున్నారని అది మన జాతిని విముక్తి పరిచే దిశగా రాజకీయ చైతన్యానికి నాంది అని వారు పేర్కొన్నారు ఎమ్మార్పీఎస్ పోరాటం దశలవారీగా ముందుకు సాగుతున్న వేళ మాదిగ విద్యార్థులు ప్రేక్షకుల్లా కాకుండా పోరాటాలకు ముందు నడవాలని వారు పిలుపునిచ్చారు భవిష్యత్ తరాల బ్రతుకులు మార్చే ఈ ప్రయాణంలో మాదిగ విద్యార్థులే ప్రధాన పాత్ర పోషించాలన్నారు చదువు మనకు జ్ఞానాన్ని ఇస్తే చైతన్యం మనకు దిశను చూపిస్తుంది పోరాటం మనకు విముక్తిని అందిస్తుందని దినికి టేకుమట్ల మండలంలో ఉన్నటువంటి విద్యార్థులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ ఎఫ్ నాయకులు పాల్గొని జిల్లా కమిటీ విజయవంతం చేయగలరు అని వారు పిలుపునిచ్చారు

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే రీ సర్వే లక్ష్యం



జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

పరకాల, నేటిధాత్రి: భూముల రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం ఆత్మకూరు మండలం బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని కామారం గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలునుకున్నారు.భూముల హద్దులు,విస్తీర్ణం,యాజమాన్య వివరాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.రైతులు సర్వేకు సహకరించి తమ భూముల హద్దులను స్పష్టంగా చూపించాలని కోరారు.రీ సర్వేను పారదర్శకంగా,వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ తోట లక్ష్మి,అధికారులు,సర్వేయర్లు,రైతులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



పరకాల, నేటిధాత్రి: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు కోసం రెండు డెస్కులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓటరు నమోదు గడువు సమీపిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్దిష్ట సమయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల క్లస్టర్ ఇన్‌చార్జిలు అల్లం శ్రీరామ్,దొమ్మటి కృష్ణకాంత్ ఇనుముల రాము,కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు,56వ బూత్ బీఎల్ఏ బొమ్మకంటి చంద్రమౌళి,రెండో వార్డు అధ్యక్షులు బొచ్చు రాజు పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌కు ఘన స్వాగతం పలికిన మున్సిపల్ చైర్‌పర్సన్



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కంచర్ల నరేష్ రెడ్డికి నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ వైస్ చైర్మన్ శ్రీ గంధం నరేందర్ గుప్తా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నూతన కమిషనర్ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనలో సమన్వయంతో ముందుకు సాగాలని ఈ వారు సందర్భంగా పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, మాదాసి రవి, బీరం భరత్ రెడ్డి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నర్సాగౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్



నిర్మల్, నేటిధాత్రి: ఇటీవల రోడ్ ప్రమాదంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ కుమారుడు సిద్ధార్థ బహుజన్ గౌడ్ మరణించగా బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ కాలోనిలో నర్సాగౌడ్ కుటుంబాన్ని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ పరామర్శించారు.ఆయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ ,రాష్ట్ర నాయకులు మాదాసు స్వామి యాదవ్, ప్రభు పూజరి, కొండాజీ నరేంద్రచారి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు పడాల రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మామునూరు విమానాశ్రయం పనులు వేగవంతం చేయాలి

బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు...

డిసెంబర్‌లో శంకుస్థాపనకు అవకాశం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ...



నర్సంపేట, నేటిధాత్రి:

వరంగల్‌లోని చారిత్రాత్మక మామునూరు విమానాశ్రయ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రితో భేటీ అయిన ఆయన.. విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. మామునూరు విమానాశ్రయ డిజైన్, నిర్మాణం కాకతీయుల కళా వైభవంతో పాటు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండేలా చూడాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి కావాల్సిన అన్ని రకాల అనుమతులు, ప్రక్రియలు దాదాపు పూర్తవుతున్నాయని.. వచ్చే డిసెంబర్ నెలలో శంకుస్థాపన చేసే అవకాశం ఉందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక విమానాశ్రయ నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు మంత్రి తెలిపి నట్లు ఎర్రబెల్లి పేర్కొన్నారు.మామునూరు ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే వరంగల్ దాని చుట్టుపక్కల ప్రాంతాల పారిశ్రామిక ప్రగతి వేగవంతమవుతుందని, పర్యాటక రంగానికి విశేష ప్రజాదరణ లభించి ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

75 శాతం రాయితీతో రైతులకు తార్పాలిన్ కవర్ల పంపిణీ

ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన పథకం కింద పంపిణీ



జైపూర్, నేటిధాత్రి:

రైతులకు వ్యవసాయ పనుల్లో తోడ్పాటునందించడంతో పాటు, పంటల సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ వైశాక పూర్ణచందర్ అన్నారు.జైపూర్ మండలం కాన్కూర్ గ్రామంలో బుధవారం ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన పథకం కింద 75 శాతం రాయితీతో రైతులకు అందిస్తున్న తార్పాలిన్ కవర్లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ..వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.రైతులు ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు శివాజీ,వినోద్, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ గౌడ్,రైతులు పాల్గొన్నారు.

సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణకు సర్వే ప్రారంభం.

పెండింగ్ దరఖాస్తుదారులు తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలి...

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాములు



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: సింగరేణి నంత్ గతంలో ప్రభుత్వానికి అప్పగించిన స్థలాల్లో నివాసముంటున్న వారి స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలో గల పలు ఏరియాల్లో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాములు మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పెండింగ్ దరఖాస్తుల ఆధారంగా ఇళ్లు, స్థలాల కొలతలు చేపట్టారు. జీవో 76 కింద గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులకు కన్వేయెన్స్ డీడ్ జారీ చేసి, 22-ఏ నిషేధిత జాబితా నుంచి స్థలాలను తొలగించనున్నట్లు అదనపు కలెక్టర్ రాములు తెలిపారు. ప్రస్తుతం పాత పెండింగ్ దరఖాస్తుదారులకు మాత్రమే అవకాశం ఉందని, కొత్త దరఖాస్తులు స్వీకరించడం లేదని స్పష్టం చేశారు. గతంలో చలానా లేదా డీడీ చెల్లించి ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నవారు సంబంధిత రసీదులు, ఆధారాలతో మందమర్రి తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. సర్వేలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సింగరేణి ఒప్పందాలను సర్కులర్ల రూపంలో వెంటనే విడుదల చేయాలి.

ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ..

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:



సింగరేణిలో డైరెక్టర్ల స్థాయి సమావేశాలు, వ్రర్కర్ కమిటీ సమావేశాల్లో కుదిరిన ఒప్పందాలను జాప్యం లేకుండా సర్కులర్ల రూపంలో విడుదల చేసి అమలు చేయాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ డిమాండ్ చేశారు. బుధవారం మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సీహెచ్పీలో ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని సీహెచ్పీ ఎస్ఈ చంద్రమౌళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్బర్ అలీ మాట్లాడుతూ కార్మికులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సొంతింటి కల, పర్మినెంట్పై ఆదాయపు పన్ను మినహాయింపులు, క్వార్టర్ స్కీమ్ తదితర హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. సింగరేణిలో ఆర్థిక పరిస్థితిపై కార్మికుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని, గుర్తింపు సంఘంతో కుదిరిన అన్ని ఒప్పందాలను సర్కులర్లుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, సీహెచ్పీ కమిటీ సభ్యులు సీతారామారావు, అబ్బాస్, డొక్కు శ్రీను, శ్రీధర్, సిరాజ్, మండల శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, క్రాంతి, జంగం శ్రీనివాస్, ఆవుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కరువును ఎదుర్కొనేందుకు ఇందారం గ్రామసభలో కీలక తీర్మానం

నీరు,విద్యుత్ పొదుపుపై గ్రామస్తుల ప్రతిజ్ఞ.. కరువు నివారణకు ముందస్తు చర్యలు....



జైపూర్, నేటిధాత్రి: కరువు ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇందారం గ్రామ సర్పంచ్ మహ్మద్ ఫయాజ్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు.కరువు ప్రభావం,దాని పర్యవసానాలు, ఉపశమన చర్యలపై బుధవారం ఇందారం గ్రామపంచాయతీ పరిధిలో అవగాహన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపతి బాపూరావు మాట్లాడుతూ.. కరువు కారణంగా వర్షపాతం తగ్గి పంటల దిగుబడులు పడిపోవడంతోపాటు తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడతాయని,ఆహార కొరతతోపాటు విద్యుత్ వినియోగంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామంలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని,విద్యుత్ ఆదా చేయాలని,గ్రామపంచాయతీ పరిధిలోని మోటార్లు,బోరుబావులను క్రమపద్ధతిలో నియంత్రిస్తూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ రంగంలో తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని,పశువులకు పశుగ్రాసం అందుబాటులో ఉంచడంతోపాటు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని వివరించారు.కరువు తీవ్రత పెరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

నీరు,విద్యుత్ పొదుపుపై ఏకగ్రీవ తీర్మానం....కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్తులంతా నీరు,విద్యుత్ను పొదుపుగా వినియోగిస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు.గ్రామంలో ఆహారం,నీరు,విద్యుత్ను క్రమశిక్షణతో వినియోగిస్తూ కరువు నివారణకు తమవంతు సహకారం అందిస్తామని ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు.కరువును ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్ను సర్పంచ్ మహ్మద్ ఫయాజ్,ఎంపీడీవో శ్రీపతి బాపురావు విడుదల చేశారు.

పాఠశాలలో వర్షపు నీటి సంరక్షణ పనుల పరిశీలన....గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పైకప్పుపై పడే వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించేలా ఏర్పాటు చేసిన రూఫ్టాప్ హార్వెస్టింగ్ పిట్కు ముగ్గ వేశారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును సర్పంచ్, ఎంపీడీవో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్,మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి,శ్రీదేవి, విద్యుత్ లైన్మెన్,పశువైద్య సహాయకుడు,ఏపీవో బాలయ్య, ఈసీ రాజమౌళి,సాంకేతిక సహాయకుడు తిరుపతి,క్షేత్ర సహాయకుడు సుదర్శన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉపసర్పంచ్ ఎలకటూరి శివ, వార్డు సభ్యులు,మహిళా సంఘాల సభ్యులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

కరువు మండలాల రైతులకు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ....

భూపాలపల్లి, నేటిధాత్రి: జిల్లాలో కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభావిత మండలాల రైతులకు బ్యాంకుల ద్వారా అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఉపశమనం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎల్డిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కరువు పరిస్థితులు, రైతులకు బ్యాంకుల ద్వారా అందించాల్సిన సహాయక చర్యలు, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై సమీక్షించారు.



రాష్ట్రంలో కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం కరువు ప్రభావిత మండలాలను గుర్తించిందని, జిల్లాలో కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్ రావు, కొత్తపల్లి గోరి మండలాలుగా ప్రకటించినట్లు ఆయన స్పష్టం చేశారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లోని రైతులకు ఉపశమనం కల్పించేందుకు ఎస్ఎల్బీసీ ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం పంట రుణాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సూచించారు.

కరువు ప్రభావిత మండలాల రైతులకు 12 నెలల మారటోరియం కల్పించడంతో పాటు రుణాల చెల్లింపు కాలపరిమితిని మొత్తం 36 నెలల వరకు పొడిగించే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. ఈ మార్గదర్శకాలను బ్యాంకర్లు సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమయంలో రుణాల చెల్లింపుల కోసం వారిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని కలెక్టర్ బ్యాంకు అధికారులకు స్పష్టం చేశారు. రైతుల పట్ల మానవతా దృక్పథంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బ్యాంకులను ఆశ్రయించే రైతుల దరఖాస్తులను సానుకూలంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు రుణ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వరి సాగు విస్తీర్ణం 38 వేల ఎకరాలకే పరిమితం జిల్లాలో గత సీజన్లో లక్ష 5 వేల ఎకరాలకు పైగా వరి సాగు చేయగా, ప్రస్తుత కరువు పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ సీజన్లో వరి సాగు విస్తీర్ణాన్ని సుమారు 38 వేల ఎకరాలకే పరిమితం చేసేలా వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు నీటి లభ్యతను బట్టి పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని పేర్కొన్నారు.కరువు ప్రభావిత రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని, రైతులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించేలా సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ సమావేశంలో ఎల్డీఎం బి. నాగరాజు, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ సాయి, ఏజీఎం, నాబార్డ్ చైతన్య, ఏజీఎం చంద్రశేఖర్, ఎస్బీఐ ఆర్ఎం ఆర్బీఓ వరంగల్ రూరల్ ఏవీఎన్ సుబ్బారావు, యూబీఐ ఏజీఎం తేజవత్ సర్వేష్, ఏజీఎం డీసీసీబీ కృష్ణ మోహన్, ఏజీఎం కేడీసీసీ ఎల్. రాజశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, జిల్లాలోని అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

కరువు అంచనాలో ప్రభుత్వం విఫలం: పెద్దారపు రమేష్

వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలను అధిక కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి...

కలెక్టరేట్ ఎదుట ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో ధర్నా...

రూ.50 వేల కోట్ల కరువు సాయం అందించాలి....



వరంగల్, నేటిధాత్రి: రాష్ట్రంలో కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి శాస్త్రీయంగా అంచనా వేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ధ్వజమెత్తారు. కరువు తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడంలో యంత్రాంగం విఫలమైందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రానికి రూ.50 వేల కోట్ల కరువు సహాయం అందించాలని, వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలను అధిక కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో కేవలం 8 మండలాలను మాత్రమే మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించి, మిగతా వాటిని విస్మరించడం అన్యాయమన్నారు. భూగర్భ జలాలు అడుగంటి, చెరువులు-కుంటలు ఎండిపోయి రైతులు వేసిన పంటలన్నీ కళ్ల ముందే కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి రాక రైతులు, పనులులేక వ్యవసాయ కూలీలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



కేంద్రం రాష్ట్రానికి రూ.20 వేల కోట్ల తక్షణ సాయం అందించాలని కోరారు.అనంతరం పార్టీ ప్రతినిధి బృందం జిల్లా డీఆర్వో విజయలక్ష్మికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు సింగతి సాంబయ్య, నర్ర ప్రతాప్, వంగల రాగసుధ, కనకం సంధ్య, నాగెల్లి కొమురయ్య, సింగతి మల్లికార్జున్, సుంచు జగదీశ్వర్, బలుసుకూరి నరసయ్య, గణిపాక ఓదెలు, మహమ్మద్ ఇస్మాయిల్, ఐతం నాగేష్, మాలి ప్రభాకర్, నరసయ్య, గూడ సురేష్, ఉడుత గణేష్ తదితరులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి పలు డిమాండ్లు:

కరువుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి. పత్తి, మిర్చి పంటలకు ఎకరాకు రూ.50,000, మొక్కజొన్న, వరి పంటలకు రూ.30,000, ఇతర పంటలకు రూ.20,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ కింద 200 రోజుల పనిదినాలు కల్పించి, రోజువారీ కనీస వేతనం రూ.400 ఇవ్వాలి.కరెంటు కోతలను నివారించి, రైతులకు సాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి.పేదలందరికీ 14 రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మోర్తాల చందర్రావు, గోనె కుమారస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పటికీ కేవలం కొన్ని మండలాలకే పరిమితం చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రాష్ట్రం మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, ముక్కెర రామస్వామి, నగర కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి ఎద్దడి, ఉపాధి లేమిని నివారించడానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,

పద్మశాలీ సమాజానికి శాసనమండలిలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి



ప్రొఫెసర్ గడ్డం భాస్కర్కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

పరకాల, నేటిధాత్రి: పద్మశాలీ సమాజానికి శాసనమండలిలో సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ,కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ గడ్డం భాస్కర్కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు,పద్మశాలీ నాయకులు,మేధావులు,సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గాంధీ జయంతి సందర్భంగా సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీ సమాజానికి శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పించే అంశాన్ని ప్రకటించడం హర్షణీయమన్నారు. చేనేత రంగానికి,నేతన్నలకు గుర్తింపు కల్పించేలా ప్రొఫెసర్ గడ్డం భాస్కర్కు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికశాస్త్రంలో విశేష అనుభవం కలిగిన ఆయన కాకతీయ విశ్వవిద్యాలయంలో విభాగాధిపతిగా, యూజీసీ సాప్ కోఆర్డినేటర్గా పనిచేశారని,51 పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు పలువురు పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించారని తెలిపారు.చేనేత రంగ సమస్యలపై పరిశోధనలు చేయడంతో పాటు కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గదర్శకత్వంలో చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.అలాగే వివిధ జిల్లాల్లో పద్మశాలీ సమాజ అభివృద్ధి,విద్య,ఉపాధి,యువత సంక్షేమం,సామాజిక ఐక్యత కోసం నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు.ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే చేనేత కార్మికుల సమస్యలు,బీసీల సామాజిక,ఆర్థిక అభివృద్ధి,విద్యారంగ సమస్యలకు శాసనమండలిలో సమర్థవంతమైన ప్రాతినిధ్యం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాదు రఘువీర్ మాజీ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు,నల్లేల బిక్షపతి మాజీ వైస్ ప్రిన్సిపల్,గుడిగంటి రవి మాజీ పరకాల డివిజన్ గీత పారిశ్రామిక సంఘం,మూర్తి ఓబిసి ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్,శ్రీకాంత్ అనగంటి ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు,బైరి రవి జిల్లా ఓబీసీ యూత్ కన్వీనర్,సాయికుమార్ ఓబిసి యూత్ కన్వీనర్,జి సునీల్ ఓబీసీ యూత్ కన్వీనర్,కిషన్ కుమార్ బీసీ,జనార్దన్ గౌడ్ బీసీ,తాళ్లపల్లి రామస్వామి లు పాల్గొన్నారు.



అర్పణపల్లి అంగన్వాడి స్కూల్ పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

కేసముద్రం, నేటిధాత్రి: కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పిల్లలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులకు వేడి వేడి కిచిడి, ఉప్మాను అందించారు. పిల్లలు సంతోషంగా, ఉత్సాహంగా ఆహారాన్ని స్వీకరించారు. ప్రతి బిడ్డకు సమానంగా, పరిశుభ్రమైన పద్ధతిలో ఆహారం అందేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకున్నారు.పిల్లల్లో పోషకాహార లోపం తలెత్తకుండా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతిరోజూ గుడ్లు, పాలు, బియ్యం, పప్పు వంటి పౌష్టికాహారాన్ని అందిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ, ఉప సర్పంచ్ కంచ రాధిక, ప్రధానోపాధ్యాయురాలు రమ, అంగన్వాడీ టీచర్ రేణుక సౌందర్య, ఉపాధ్యాయులు రాజు, సురేష్, స్వామి, విజయ్, ఆయమ్మ యాకాంత, గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న కమిషనర్ కాటం భాస్కర్కు ఘన సన్మానం

మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట మున్సిపల్ కమిషనర్గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కాటం భాస్కర్ కు నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ కాటం భాస్కర్ కమిషనర్గా ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. ప్రజలకు అందించిన సేవలు, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమని తెలిపారు..అనంతరం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయనకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కౌన్సిలర్లు బీరం భరత్ రెడ్డి, మాదాసి రవి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి లోనాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాములు పరామర్శించిన

తెలుగుదేశం తెలుగుదేశం అధికార ప్రతినిధి జోష్ణ



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రాములు గతములో రోడ్డు ప్రమాదం గాయ పడ్డారు రాములు మోకాళ్ళ చిప్ప శస్త్ర చికిత్స హైదరాబాద్ లో ప్రవేట్ దవాఖానలో చేయిశీచు కున్నారు ఈసందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జోష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ నుండి ఎలాంటి అవసరం ఉన్న అని విధాల ఆదుకుంటామని రాములుకు ధైర్యం చెప్పారు త్వరగా కోలుకొని నాగర్ కర్నూలు వనపర్తి జిల్లాలో తెలుగుదేశం పార్టీకి సేవలు అందించా లని కోరారు రాములు ను పరామర్శించిన వారిలో కొత్త గొల్లశంకర్ లచ్చ గౌడ్ కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు ఈమేరకు రాములు తెలుగుదేశం పసుపు కలరు చొక్క వేసుకొని తెలుగుదేశం పార్టీ నేతల ను సంతోష పరిచారు

స్వేరో ఆత్మీయ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణ



పరకాల, నేటిధాత్రి: ఈనెల 22న వరంగల్ నగరంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని స్వేరో నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్వేరో ఫౌండర్ చైర్మన్,డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పరకాల పట్టణంలోని అమరధామంలో స్వేరో పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సమ్మేళనం గోడపత్రికను ఆవిష్కరించారు.నియోజకవర్గ సమ్మేళనం కన్వీనర్ ఒంటేరు చక్రి స్వేరో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ ఇన్చార్జి అమ్మఒడి శ్రీనివాస్ ఎల్తూరి,స్టీరింగ్ కమిటీ సభ్యులు పెండెల రవీందర్ స్వేరో,పసుల రాజేందర్,పరకాల మండల అధ్యక్షుడు మేకల అశోక్,ఆత్మకూరు మండల స్వేరో నాయకులు ఆర్వం మధుసూదన్,ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బొచ్చు రాజు,స్వేరో నాయకులు ఏకు కార్తీక్,లడ్డు సుధాకర్,రాజు,రాహుల్,విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ను కలిసిన ప్రొఫెసర్ కోదండరాం బృందం



హైదరాబాద్/ నర్సంపేట, నేటిధాత్రి: తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయింది. హైదరాబాద్లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని పలు ప్రజా సమస్యలు, ముఖ్యమైన అంశాలపై సీఎంకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు త్వరగా విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రొఫెసర్ కోదండరాం కోరారు. అలాగే ప్రాణహిత-చేవెళ్ల 22వ ప్యాకేజీ కింద చేపట్టాల్సిన ప్రాజెక్టుల నిర్మాణం, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల తెగిపోయిన చెరువులు, ఆనకట్టల పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సీఎంతో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్-నినో ప్రభావం కారణంగా నష్టపోతున్న కౌలు రైతులకు మద్దతుగా నిలవాలని, తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉత్పన్నమవుతున్న తాగు, సాగునీటి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ భేటీలో టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పి.ఎల్. విశ్వేశ్వరరావు, ధర్మార్జున్, గోపగాని శంకర్రావు, బైరి రమేష్, అధికార ప్రతినిధులు సలీం పాషా, నిజ్జన రమేష్, ఆశప్ప, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ వివరాలను టీజేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

విద్యుత్షాక్తో మూడు పాడి ఆవులు మృతి



బాలానగర్, నేటిధాత్రి: మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని జాలుగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని పలుగు గడ్డ తండాలో మంగళవారం రాత్రి విద్యుత్షాక్తో మూడు పాడి ఆవులు మృతి చెందాయి. తండాకు చెందిన విస్లావత్ బిక్య నాయక్కు చెందిన ఆవులు మృత్యువాత పడటంతో తీవ్ర నష్టం వాటిల్లింది. జీవనోపాధిగా ఉన్న పాడి ఆవులను కోల్పోవడంతో బాధితుడు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ప్రారంభం..



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం పలు గ్రామాలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ప్రజాప్రతినిధులు నాయకులు... ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగల రాజు నాయకులు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ. రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని. రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మద్దతు ధర కంటే తక్కువ దళారులకు అమ్మి నష్టపోవద్దని. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందని ఆధర్య పడవద్దని. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. తెలియజేస్తూ తంగళ్ళపల్లి మండలంలోని. రామన్నపల్లి. బస్వాపూర్. నరసింహుల పల్లె. ఇంద్రానగర్. భరత్ నగర్. గ్రామాలలో సర్పంచుల ఉప సర్పంచ్ల తో కలిసి. స్థానిక సర్పంచులు ఆత్మకూరు జ్యోతి. పూర్మాని రాజశేఖర్ రెడ్డి. చెక్కపల్లి శరణ్య లింగారెడ్డి. చిట్యాల దేవేంద్ర వెంకన్న. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగేల రాజు ఇతర నాయకులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి. మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్. ఉప సర్పంచులు. శరత్ శ్రీనివాస్. నాయకులు ముందాటి తిరుపతి యాదవ్. నలువాల జలంధర్ రెడ్డి. ఎడ్ల తిరుపతి. నక్క సురేష్. సిరిసిల్ల మహేష్. మల్లేశం. సురేష్. తిరుపతి. జనార్ధన్. భాను. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఖాకీ కల నిజం చేసుకోండి.. స్టడీ మెటీరియల్ అందజేసిన కలెక్టర్ పవార్, ఎస్పీ నర్సింహ

- ఒత్తిడికి గురికాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి....
- లక్ష్యం, గమ్యం స్పష్టంగా ఉండాలి....
- ఎక్కువ మంది ఉద్యోగాలు సాధించాలి....
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.....



కోదాడ, నేటిధాత్రి: ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత ముందస్తు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందించడంలో భాగంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడ పట్టణంలోని (కెఆర్ఆర్) కళాశాల ప్రాంగణంలో శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారుల సమక్షంలో 11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. జీవితంలో లక్ష్యం స్పష్టంగా ఉండాలని, గమ్యాన్ని చేరుకునేందుకు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.



ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా అధిగమించాలని, పరీక్షల విషయంలో ఒత్తిడికి గురికావద్దని అన్నారు. చదవాల్సిన సబ్జెక్ట్ ఎంత ఉంది, పరీక్షకు అందుబాటులో ఉన్న సమయం ఎంత ఉందో ముందుగానే అంచనా వేసుకుని సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నారు. గత ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రశ్నల సరళిపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. పరీక్ష సమయానికి సబ్జెక్టుపై కనీసం మూడుసార్లు రివిజన్ చేసుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ ఐపీఎస్ రూపొందించిన ప్రణాళికతో, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి ఎమ్మెల్యేల సహకారంతో జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపక బృందం, ఫిజికల్ ఈవెంట్స్‌లో అనుభవం ఉన్న పోలీసు సిబ్బందితో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తూ శిక్షణను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అభ్యర్థులకు మంచి సబ్జెక్టుతో కూడిన 11 పుస్తకాల స్టడీ మెటీరియల్ అందించడం ద్వారా పరీక్షలకు మరింత మెరుగ్గా సిద్ధమయ్యే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. యువత విలాసాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకోవాలని, నిత్యం సాధన చేస్తే అసాధ్యం అనేది ఉండదని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి భోజన, వసతి సౌకర్యాలతో ఉచిత శిక్షణ అందిస్తున్నామని, ఒక యజ్ఞంలా కృషిచేసి ప్రతి ఒక్కరూ పోలీసు ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గార్ల ప్రత్యేక పర్యవేక్షణతో ఎక్కువ మంది యువత పోలీసు ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శిక్షణ అందించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని అన్నారు. అభ్యర్థులకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడలోనే శిక్షణ ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 400 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ఈ శిక్షణకు అభ్యర్థుల ఎంపికలో భాగంగా 1400 మందికి పరీక్ష నిర్వహించి, ప్రతిభ ఆధారంగా 400 మందిని ఎంపిక చేశామని తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, అనుభవజ్ఞులైన పోలీసు సిబ్బందితో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నామని, అభ్యర్థులు పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఉచిత శిక్షణ అభ్యర్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన.. పోస్టర్ ఆవిష్కరణ..ప్రస్తుత సాంకేతిక యుగంలో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల గురించి వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి ఉపయోగించుకోవాలని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారులతో కలిసి సైబర్ సెక్యూరిటీ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఇన్‌స్పెక్టర్లు రామారావు, శివకుమార్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ఆర్ ఎస్సైలు సాయిరాం, సురేష్, అన్వర్, అధ్యాపకులు, శిక్షణ అందిస్తున్న పోలీసు సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి


శాయంపేట, నేటిధాత్రి: గ్రాడ్యుయేట్ల భవిష్యత్తు కోసం పట్ట భద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించా లని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు వరంగల్ – ఖమ్మం – నల్గొండ గ్రాడ్యుయేట్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి మద్దతుగా మండలంలోని మందారిపేట లో బుధవారం ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ, ప్రభుత్వ పథకాలను వివరించారు. అలాగే పట్టభద్రుల సమ స్యలు, వారి ఆకాంక్షలను చట్టసభల్లో సర్వోత్తం రెడ్డి ప్రస్తావిస్తారని అన్నారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులు వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి రవీందర్, చిందం రవి, నిమ్మల రమేష్, కుక్క ల తిరుపతి, రావుల శ్రీనివాస్, కొమ్ముల భాస్కర్, పైడి, తక్కల్ల సాంబయ్య, కొమ్ముల విష్ణు, బడుగు అశోక్ పాల్గొన్నారు



ఎస్‌డబ్ల్యూసీ గోదాంలో కలెక్టర్,ఎస్పీ తనిఖీ.. భద్రత, నిల్వ లపై ఆరా!

- బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు.. అధికారులకు కలెక్టర్ ఆదేశం
- ఆరు బఫర్ గోదాంల హమాలీలకు లేబర్ కార్డులు ఇప్పిస్తాం

కోదాడ, నేటిధాత్రి:



గోదాంలలో బియ్యం నిల్వ, నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఎస్‌డబ్ల్యూసీ గోదాంను జిల్లా కలెక్టర్, ఎస్పీ కె.నరసింహ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. గోదాంలోని బియ్యం నిల్వలను, నిర్వహణ తీరును పరిశీలించారు. స్టాక్ రికార్డులను తనిఖీ చేయడంతో పాటు బియ్యం శాంపిల్స్ సేకరించి నాణ్యత పరీక్షలు చేయించారు. పరీక్ష ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదలకు పంపిణీ చేసే సన్న బియ్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేయాలని సూచించారు. బియ్యం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని గోదాం మేనేజర్, టెక్నికల్ అసిస్టెంట్లకు స్పష్టం చేశారు. నిల్వ చేసే విధానం, భద్రతా ప్రమాణాలు, ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ (ఎఫ్ఐఎఫ్ఓ) పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.



- హమాలీలకు లేబర్ కార్డులు
- అనంతరం గోదాంలో:

పనిచేస్తున్న హమాలీలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తమకు లేబర్ కార్డులు ఇప్పించాలని వారు కోరగా కలెక్టర్ వెంటనే స్పందించారు. సంబంధిత లేబర్ అధికారితో మాట్లాడి జిల్లాలోని ఆరు బఫర్ గోదాంలలో పనిచేస్తున్న హమాలీలందరికీ లేబర్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీల ఇతర సమస్యలను కూడా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో హమాలీలు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ సంతోష్ కిరణ్ ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్ సందీప్, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్ రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ కట్టపైకి ర్యాంపు నిర్మించాలి




ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ విట్టల్‌కు తిప్పారం సర్పంచ్ వినతి

సిద్దిపేట, నేటిధాత్రి: సిద్దిపేట జిల్లాకుకునూర్ పల్లి మండలం తిప్పారం గ్రామంలో మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్టపైకి వెళ్లేందుకు ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ ,గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. తిప్పారం గ్రామానికి విచ్చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ విట్టల్‌ను గ్రామస్తులు కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.మల్లన్నసాగర్ కట్టపైకి వెళ్లేందుకు ర్యాంపు నిర్మాణం అందుబాటులోకి తీసుకురావడం వల్ల గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ర్యాంపు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్తులు సమర్పించిన వినతిపై ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ విట్టల్ సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో ర్యాంపు నిర్మాణానికి మార్గం సుగమం అవుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ ఆకుల భద్రప్ప, ఉప సర్పంచ్ నవీన్ వార్డ్ మెంబర్ సురేష్ గౌడ్ ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు

రామారావుపేటలో జల సంరక్షణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

- వర్షపు నీటి సంరక్షణతో భూగర్భ జలాల పెంపునకు చర్యలు...

జైపూర్, నేటిధాత్రి:



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రామారావుపేట గ్రామ పంచాయతీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవతి బావురావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న జల సంరక్షణ పనులను పరిశీలించి, వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.వీబీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంపై వర్షపు నీటిని ఒడిసిపట్టే వ్యవస్థ నిర్మాణానికి ముగ్గు పోశారు.అనంతరం బోరు బావుల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించే పునర్భరణ నిర్మాణ పనులను పరిశీలించారు.తదుపరి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు.నిర్మాణాల వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేసి, పరిశీలన ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంట గ్రామ సర్పంచ్ పులి రాజశేఖర్, ఈసీ రాజమౌళి, పంచాయతీ కార్యదర్శి రజిత, వార్డు సభ్యులు, సీనియర్ మేట్ సురేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రానికి చెందిన పోతర్ల మల్లికార్జున్ , రజిత దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న సాయి కృష్ణల నిశ్చితార్థ వేడుకలో బుధవారం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటె మియా, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు నాయకపు రఘుపతి గౌడ్ లు పాల్గొని ఆశీర్వదించారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి సానుకూల స్పందన...

భూపాలపల్లి, నేటిధాత్రి: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు తమ గళాన్ని వినిపించారు. హైదరాబాద్‌లోని మియాపూర్--చందానగర్‌లో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఆరోగ్య బీమా హెల్త్ కార్డులు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడం, జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన ఆవశ్యకతను ప్రస్తావించారు. ప్రభుత్వం అందిస్తున్న హెల్త్ కార్డులు సక్రమంగా పనిచేయకపోవడంతో అనేక మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్య సమస్యల సమయంలో సరైన వైద్య సేవలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. హెల్త్ కార్డుల సమస్యను తక్షణమే పరిష్కరించి, జర్నలిస్టు కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ సమక్షంలో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డికి ఈ సమస్యలను సభావేదిక ద్వారా వివరించారు. జిల్లా నాయకులు ప్రస్తావించిన సమస్యలపై మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల అంశాలపై ప్రభుత్వం నుంచి త్వరలోనే సానుకూల స్పందన వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన భద్రత కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా జిల్లా నాయకులు పేర్కొన్నారు.

పరకాల గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల వితరణ

- బొచ్చు రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

పరకాల, నేటిధాత్రి: విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో బుధవారం పరకాల పట్టణంలోని గ్రంథాలయానికి ఎస్సై,కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను వితరణ చేశారు. ఈ పుస్తకాలను డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని,భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొచ్చు రాజు,టీఆర్ఎస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ,మంద నరేష్,తెలంగాణ రక్షణ సేన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పై అవగాహన కార్యక్రమం



దోపిడీ, పీడన లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యం

సిపిఐ (ఎంఎల్) కోల్‌బెల్ట్ కార్యదర్శి సంగతి తిరుపతి రెడ్డి

శ్రీరాంపూర్, నేటిధాత్రి: అమరవీరుల ఆశయాల సాధన కొరకు నిర్విరామ పోరాటాలను కొనసాగిస్తూ..దోపిడి, పీడన లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజానికం ముందుకెళ్లాలని సిపిఐ (ఎంఎల్) కోల్‌బెల్ట్ కార్యదర్శి సంగతి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం



శ్రీరాంపూర్‌లోని ఆర్కే-6 కొత్త రోడ్డు ప్రాంతంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద విప్లవ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ కోల్‌బెల్ట్ కార్యదర్శి సంగతి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. భూమి, భుక్తి, దేశ విముక్తి, కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా సాగిన విప్లవోద్యమంలో శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన కొమరక్క సారక్క ముక్కెర లచ్చన్న, రెడపాక నారాయణ, పులి శ్రీనివాసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ మరువలేనివని కీర్తించారు.అమరవీరులకు నిజమైన నివాళి అర్పించడమంటే వారు ఆశించిన లక్ష్యాల సాధన కోసం పోరాటాలను కొనసాగించడమేనని పేర్కొన్నారు. అనంతరం అరుణోదయ కళాకారులు అమరవీరుల స్మృతిలో విప్లవ గీతాలు ఆలపించి సభికుల్లో పోరాట స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ-ఐఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, రాష్ట్ర నాయకులు ఎస్. శేఖర్, మల్లన్న, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. జ్యోతి, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓ డబ్ల్యూ) రాష్ట్ర నాయకురాలు అనిత, జి ఎల్ బి కే ఎస్ -ఎస్ సి సి డబ్ల్యూ యు డివిజన్ నాయకులు భీముని పోషం, శంకరి సత్యం, రాజు, కిరణ్, ఈశ్వర్, పైడి రాజు, కృష్ణ, శ్రీను, రాజయ్య, లలిత, తిరుపతమ్మ, ముత్తక్క, ఆర్తి, సుజాత, హంస, రాజేశ్వరి, గౌరమ్మ, బూదమ్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి లో బిజెపి ఉపాధ్యక్షుడు కూన శ్రీకాంత్ కు సన్మానం



వనపర్తి, నేటిధాత్రి: 4 నేటిమనదేశమ్ ప్రతినిది వనపర్తి లో వనపర్తి బి జె పి ఉపాధ్యక్షుడు కూన శ్రీకాంత్ ను సన్మానము చేశామని కొండ కిషోర్ తెలిపారు ఈసన్మానా కార్యక్రమంలో మహేష్ కొండ కిషోర్ మెడిశెట్టి బాలు బిలకంటి మహేష్ లింగం విక్రమ్ వెంకటరమణ ప్రణీత్ గుంత ఉమేష్ తదితరులు పాల్గొన్నారని కిషోర్ తెలిపారు ఈసందర్భంగా కిషోర్ మాట్లాడుతూ బి జె పి పార్టీ లో భవిష్యత్తు లో మరి ఎన్నో పదవులు చేపట్టి ప్రజా సమస్యలపై స్పందించాలని శ్రీకాంత్ ను కోరారు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలి

అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు,చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.బుధవారం భీమిని,కన్నెపల్లి మండలాల్లో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి పనులను, విద్యాసంస్థలను,వైద్య సేవలను పరిశీలించారు.భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు.పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని,వంటశాల నిర్వహణతో పాటు భోజన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.అనంతరం మండలంలోని మల్లిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పురోగతిని సమీక్షించారు.ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు,బోధనా తీరును పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘాల వి.ఓ. భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించేలా భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించారు.

విద్య,వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి.... కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్,అక్కడ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.అనంతరం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి,ప్రహరీ గోడ నిర్మాణ పనులు,పూర్తయిన భోజనశాలను పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల నిర్వహణ,ఇతర సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం రైతు వేదికలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న వి.బి.-జి. రామ్-జి శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి అందిస్తున్న అవగాహన,శిక్షణ కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో భీమిని మండల తహసీల్దార్ బి.కర్ణదాస్, కన్నెపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ముప్పు.. గ్రామాల్లో జల సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య...



మంచిర్యాల, నేటిధాత్రి: రాబోయే కాలంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.బుధవారం దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఆయన,వి.బి.-జి. రామ్-జి పథకం కింద చేపట్టిన నీటి సంరక్షణ,అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటిని నిల్వ చేసుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులు చేపట్టాలని సూచించారు.పథకం కింద ఇంకుడు గుంతలు,నీటి తొట్టెలు, నీటి కుంటలు,వ్యవసాయ కుంటలు,పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఉపాధి హామీ కూలీలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసి అన్ని గ్రామాల్లో నీటి సంరక్షణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్... రెబ్బనపల్లి గ్రామంలో వ్యవసాయ కుంట పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్,పనుల్లో నిమగ్నమైన 50 మంది కూలీలతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.కూలీ వేతనాలు,పెన్షన్ దరఖాస్తులు, తాగునీరు,ఇతర సౌకర్యాల కల్పనపై సమీక్షించారు.లింగాపూర్, మాకులపేట గ్రామాల పరిధిలోని అటవీ భూముల్లో చేపట్టిన కందకాల పనులను పరిశీలించి,కూలీల సమస్యలను తెలుసుకున్నారు.మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నాయని కూలీలు ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మేట్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. వి.బి.-జి. రామ్-జి పథకం కింద చేపట్టే వివిధ పనులను సమర్థంగా వినియోగించుకోవాలని, గ్రామాల్లో విస్తృతంగా నీటి సంరక్షణ పనులు చేపట్టాలని సూచించారు.ప్రతి గ్రామంలో రోజూ కనీసం 50 నుంచి 60 మంది కూలీలు ఉపాధి హామీ పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి... గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పుష్కర్ ఘాట్‌ను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.ఇరిగేషన్,మిషన్ భగీరథ,పంచాయతీరాజ్ శాఖల ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి,చేపట్టిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.గూడెం జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.రెబ్బనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించారు.వెల్లనూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు.ద్వారక గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన తీరును పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన మ్యాజిక్ ఇంకుడు గుంతలు,సామూహిక,వ్యక్తిగత ఇంకుడు గుంతలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్,మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ అచ్యుత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకకు హాజరైన పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రానికి చెందిన పోతర్ల మల్లికార్జున్ రజిత దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న, సాయి కృష్ణల నిశ్చితార్థ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోకిరాల తిరుపతిరావు, మామిండ్ల సాంబయ్య, మాజీ ఎంపీటీసీ ఎండీ షమా పాషా తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వాసవి క్లబ్ సేవా పురస్కారాలు



వీణవంక, నేటిధాత్రి: వీణవంక మండల కేంద్రంలోని లక్ష్మీగణపతి గార్డెన్ లో జరిగిన రామిడి వారి సేవాపురస్కారాలు రీజియన్ చైర్మెన్ వాసవీయన్ రామిడి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితి గా వాసవీయన్ దొడ్డ మోహన్ రావు , అబ్సర్వర్ గా వాసవీయన్ జైన అర్చన రాజ్, ఐఈసి అధికారులు వాసవీయన్ పవిత్రం శ్రీనివాసు, కలికోట శ్రీనివాస్, ఇల్లెందుల కిషోర్ కుమార్, ప్రోగ్రాం చైర్మెన్ వాసవీయన్ గంప సురేందర్, జోన్ చైర్మెన్లు వాసవీయన్ చిట్టిమల్ల హరిబాబు , అయితు రమేష్, స్వామిశెట్టి అఖిలాండం , పాలవరపు శ్రీనివాస్ , రీజియన్ సెక్రెటరీ గుండా కేదారీ మరియు వీరి రీజియన్ లో ఉన్న 13 క్లబ్బుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు , కోశాధికారులు , క్లబ్ సభ్యులు మరియు రీజియన్ లోని క్యాబినేట్ సభ్యులు పాల్గొనినారు. ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరం వాసవి క్లబ్స్ ద్వారా చేసిన సమాజసేవకు అవార్డులు అదించడం జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్య అథితి మాట్లాడుతూ... వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని నిరుపేదలకు, అవసరార్థులకు సేవలు , సహాయసహకారాలు అదించే ఏకైక సంస్థ వాసవి క్లబ్స్ అని తెలియచేశారు.

మహిళలపై దాడిని ఖండించిన డాక్టర్ రామకృష్ణ

నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపాలి



హైదరాబాద్, నేటిధాత్రి:
రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం అల్మాస్‌గూడలో క్రైస్తవ మహిళలపై దాడి జరిగిందన్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్రంగా ఖండించారు.
మహిళలను బెదిరించిన ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు, మత స్వేచ్ఛకు ఆటంకం కలిగించడం రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి, సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. వ్రతి పౌరుడి హక్కులను కాపాడుతూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ రామకృష్ణ కోరారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై వైద్యులతో కొండేటి శ్రీధర్ భేటీ



అర్హులైన పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

వరంగల్, నేటిధాత్రి: రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై మాజీ ఎమ్మెల్యే, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ప్రముఖ వైద్యులతో సమావేశమయ్యారు. వరంగల్‌లోని సుబేదారి ఆఫీసర్స్ క్లబ్‌లో డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ కార్యదర్శి డాక్టర్ వేణుతో పాటు డాక్టర్ జయసింహారెడ్డి, ప్రవీణ్, రంజిత్‌కాంత్, సురేందర్‌రెడ్డి తదితర వైద్యులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ఆవశ్యకతను వివరించారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో విద్యావంతుల భాగస్వామ్యం కీలకమని కొండేటి శ్రీధర్ కోరారు. వైద్యులు, మేధావులు ఓటరు నమోదుపై పట్టభద్రులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ, ఎమ్మెల్సీ ఓటరు నమోదు వరంగల్ జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ షా, తోపుచర్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులు ముందుకు రావాలి



అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలి.. కొండేటి శ్రీధర్

హసన్‌పర్తి, నేటిధాత్రి: ప్రజాస్వామ్య పరిరక్షణలో మేధావులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తి మహాలక్ష్మి కన్వెన్షన్‌లో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. అరాచక శక్తులను తరిమికొడదాం' అనే అంశంపై జరిగిన మేధావుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 66వ డివిజన్ మాజీ కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురుమూర్తి శివకుమార్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ.. బీజేపీపై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాలను, ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియపై వ్యక్తమవుతున్న ఆరోపణలను ప్రజలకు వాస్తవాలతో వివరించాలని కోరారు. మేధావులు, విద్యావంతులు ఈ అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓ) సంప్రదించి చట్టప్రకారం పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లం మల్లికార్జునరావు, ఆకుతోట శాంతారామ్ కర్ణ, గూడూరి లక్ష్మీనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు గుజ్జుల ప్రేమేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, పెంబర్తి సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, మంజులరెడ్డి, గరిగె మాధవి, ఉమా, శైలశ్రీ, వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ 22 మంది పై కేసు నమోదు .. 8 మందికి జైలు శిక్ష

కోదాడ, నేటిధాత్రి: మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కోదాడ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 22 మందిపై కేసులు నమోదు చేసి సోమవారం కోర్టులో హాజరుపరిచినట్లు కోదాడ ట్రాఫిక్ ఎస్సై తెలిపారు. కేసును విచారించిన గౌరవ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి,ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ ఎం.డి. ఉమర్ నిందితులకు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 7 వ్యక్తులకు ఒక్క రోజు జైలు శిక్ష రూ. 1,000/- చొప్పున జరిమానా,1 వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష రూ. 2,000/- జరిమానా మిగతా 14 మందికి రూ. 13,500/- జరిమానా మొత్తంగా 22 మందికి కలిపి రూ. 22,500/- జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో షీ టీం ఎస్సై మల్లేష్ అవగాహన



కోదాడ, నేటిధాత్రి: జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనల మేరకు కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్సై మల్లేష్ నయా నగర్ లో గల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పి అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను కళలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురీ కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా (ఏటీఎం) కార్డ్ వివరాలు (ఓటిపి) వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 112 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటనారాయణ,హెడ్ కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, మహిళా కానిస్టేబుల్ సౌజన్య, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం అమ్మకాలు జరపాలి

మహిళా రక్షణ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు చిట్టి మల్ల సుజాత



చర్ల, నేటిధాత్రి:
భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు మండలాల్లో బహిరంగ మార్కెట్‌లో అడ్డగోలుగా పెరిగిన బియ్యం ధరలను ప్రభుత్వం తక్షణమే నియంత్రించాలని మహిళా రక్షణ సంఘం నాయకురాలు చిట్టిమల్ల సుజాత డిమాండ్ చేశారు బుధవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన మహిళా రక్షణ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ బియ్యం ధరల అక్రమ పెంపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు వరి సాగు విస్తీర్ణం తగ్గడం వంట దిగుబడిపై నెలకొన్న ఆందోళనలను కొందరు రైస్ మిల్లర్లు దళారులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారని సుజాత విమర్శించారు ఇదే అదనుగా కుమ్మక్కై బియ్యాన్ని గోదాముల్లో అక్రమంగా నిల్వ చేస్తున్నారని ఆరోపించారు మార్కెట్‌లో కృత్రిమ కొరతను సృష్టించి ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని తరలిస్తూ స్థానికంగా సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం సన్న బియ్యం కిలో ధరను రూ 66 నుండి రూ79గా అధికారికంగా నిర్ణయించినప్పటికీ కిరాణా షాపుల్లో మాత్రం 25 కేజీల బ్యాగ్‌ను ఏకంగా రూ 2300 నుండి రూ 2500 వరకు విక్రయిస్తున్నారని తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా ఈ విపరీతమైన ధరల పెంపుతో నిరుపేదలు రోజువారీ కూలీ కుటుంబాల నెలవారీ బడ్జెట్ పూర్తిగా తలకిందులైందని పేర్కొన్నారు పౌరసరఫరాల అధికారులు వెంటనే మిల్లులు షాపులపై విస్తృత దాడులు నిర్వహించాలని సుజాత కోరారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించేలా చర్యలు తీసుకోకపోతే నియోజకవర్గంలోని అన్ని మండల లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళలతో కలిసి పెద్దఎత్తున ధర్నా చేపడతామని ఆమె హెచ్చరించారు ఈ సమావేశంలో మహిళా రక్షణ సంఘం నాయకులు వెంకటలక్ష్మి సంధ్య దేవి రాధా తదితరులు పాల్గొన్నారు

రీ సర్వే పనులు,ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల, నేటిధాత్రి: జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే పనులు,ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ,ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.
బుధవారం జిల్లాలోని మందమర్రి మండలంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో నిర్దేశించిన పనులను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,కార్యాలయ పనులపై సమీక్ష నిర్వహించారు. జి.ఓ. ఎం.ఎస్. నం. 76, 59, 58 క్రింద చేపడుతున్న భూముల క్రమబద్ధీకరణ పనుల పురోగతి,ఎస్ఐఆర్ ప్రక్రియని పరిశీలించి వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూ భారతి దరఖాస్తులు,మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ దరఖాస్తుదారులకు నిర్ణీత సమయంలోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారావుపేట దళిత నూతన కార్యవర్గ కమిటీని సన్మానం

సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలంలోని ధర్మారావుపేట దళితుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కడారి బాబు మాదిగ ఉపాధ్యక్షులుగా కోడెపాక ప్రవీణ్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతన కమిటీని సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్ల భద్రయ్య చిన్నపాక చిరంజీవి మాట్ల ప్రేమ్ కుమార్ చిన్న పాప పని తదితరులు పాల్గొన్నారు

డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పనుల్లో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దండి: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



హుజూర్‌నగర్, నేటిధాత్రి:
డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో ఏమైనా చిన్న చిన్న లోపాలు ఉన్నా వెంటనే రెక్టిపై చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల నముదాయాల్లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హుజుర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్లను ఎస్పీ కె. నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల మంత్రి ఆదేశాల మేరకు హౌసింగ్ యూనిట్లలోని ప్రతీ బ్లాక్‌ను కలెక్టర్ ప్రత్యక్షంగా బుధవారం పరిశీలించారు. ఇండ్లలో ఉన్న చిన్న చిన్న లోపాలను గుర్తించి, ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇండ్లతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం మెడికల్ కాలేజీ దుస్థితిపై హరీశ్ రావు ఆగ్రహం!









- పశువుల కొట్టం కంటే అధ్వానంగా కాలేజీ.. కాబోయే వైద్యుల జీవితాలతో చెలగాటం
- 26 నెలలుగా అద్దె, కరెంటు, నీటి బిల్లులు చెల్లించలేదని ఆరోపణ
- రెండు నెలల్లో అన్ని వసతులున్న భవనానికి మార్చాలని డిమాండ్

ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:

మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కనీస వసతులు కల్పించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంగళ్‌పల్లి వద్ద గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న మెడికల్ విద్యార్థుల ధర్నా శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి క్యామ మల్లేశ్‌తో కలిసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడి నుంచే జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డీఎంఈ వాణీదేవితో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

26 నెలలుగా బిల్లులు చెల్లించలేదని ఆరోపణ

ప్రభుత్వం 2024 ఆగస్టు 1న అద్దెకు తీసుకున్న భవనానికి 26 నెలలుగా అద్దెతోపాటు కరెంటు, నీటి బిల్లులు చెల్లించలేదని భవన యజమాని ప్రభుత్వానికి లేఖ రాసినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. బిల్లులు చెల్లించకపోవడంతో భవన యజమాని నిర్వహణను పట్టించుకోవడం లేదని, ఫలితంగా విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. ప్రయోగశాలలు, గ్రంథాలయం, వసతి గృహాలు కూడా అందుబాటులో లేవన్నారు. మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం.. వైద్య విద్యార్థుల కనీస అవసరాలకు నిధులు కేటాయించలేకపోతోందా అని ప్రశ్నించారు.

అనుమతులు లేకుండానే కాలేజీ నిర్వహణా?

కాలేజీ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, అగ్నిమాపక భద్రత అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు లేవని హరీశ్‌రావు ఆరోపించారు. విద్యుత్, నీటి మీటర్లు, తాగునీటి ట్యాంకు కూడా లేవన్నారు. కాలేజీ పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతోపాటు పాములు, పందులు, కుక్కలు, కోతుల సంచారం ఉందని స్వయంగా ప్రిన్సిపాల్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మూడేళ్లుగా వైద్య కళాశాలను ఎలా నిర్వహిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రెండేళ్లలో పూర్తి కావాల్సిన భవనాలకు మోక్షమెప్పుడు?

మహేశ్వరం మెడికల్ కాలేజీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 25 ఎకరాల స్థలం కేటాయించడంతోపాటు భవనాలు, వసతుల కోసం రూ.182 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్లు హరీశ్‌రావు గుర్తుచేశారు. 400 పడకల ఆసుపత్రిని కూడా మంజూరు చేశామని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడేళ్లలో ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. కాలేజీ భవన నిర్మాణానికి స్థలం ఎక్కడ నిర్ణయించాలనే విషయంపైనా ఇంకా స్పష్టత లేదని డీఎంఈ తెలిపినట్లు పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు.

విద్యార్థులకు కనీసం బస్సు సౌకర్యం కూడా లేదు

ప్రధాన రహదారి నుంచి కాలేజీకి సుమారు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందని, బస్సులను లోపలికి అనుమతించడం లేదని హరీశ్‌రావు తెలిపారు. విద్యార్థుల సొంత వాహనాలకూ అనుమతి లేకపోవడంతో ముఖ్యంగా విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ కొద్దిరోజులకే నిలిపివేశారని విమర్శించారు. విద్యార్థులు పలుమార్లు ఆందోళనలు చేసినా, కలెక్టర్, ప్రిన్సిపాల్, డీఎంఈకి వినతిపత్రాలు అందించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.

రెండు నెలల్లో కొత్త భవనానికి మార్చాలి

మహేశ్వరం మెడికల్ కాలేజీని గరిష్ఠంగా రెండు నెలల్లోగా వనస్థలిపురం లేదా ఎల్బీనగర్ టిమ్స్ సమీపంలో అన్ని వసతులున్న ప్రభుత్వ లేదా అద్దె భవనంలోకి మార్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అప్పటివరకు తాగునీరు, మరుగుదొడ్లు, రవాణా సౌకర్యాలు వెంటనే కల్పించాలని, కాలేజీ ప్రాంగణం వరకు బస్సులు, విద్యార్థుల సొంత వాహనాలను అనుమతించాలని కోరారు. జిల్లా కలెక్టర్, డీఎంఈ ధర్నా శిబిరానికి వచ్చి విద్యార్థులతో మాట్లాడి రాతపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వైద్య విద్య విస్తరణపై బీఆర్ఎస్ వాదన

కేసీఆర్ హయాంలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 33 మెడికల్ కాలేజీలు ప్రారంభించామని, ఎంబీబీఎస్, పీజీ సీట్ల సంఖ్యను గణనీయంగా పెంచామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహేశ్వరం కాలేజీకి కూడా శాశ్వత భవనం నిర్మించి ఉంటే విద్యార్థులకు ఈ ఇబ్బందులు వచ్చేవి కావన్నారు. సనత్‌నగర్ టిమ్స్‌లోనూ వెయ్యి పడకల ఆసుపత్రికి తగిన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రాలేదని, ఆపరేషన్ థియేటర్లు ప్రారంభించలేదని ఆరోపించారు. వరంగల్ హెల్త్ సిటీ, ఇతర టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాల జాప్యాన్ని కూడా ప్రస్తావించారు.

విద్యార్థులు ఆందోళన చెందకుండా ధైర్యంగా చదువుకోవాలని హరీశ్‌రావు సూచించారు. వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అవసరమైతే అసెంబ్లీలోనూ విద్యార్థుల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.



- రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల ఇళ్లలో పండుగ సంబరాలు
- ఇప్పటికే 2.21 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు.. మరో 1.90 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో
- నాలుగు కార్పొరేషన్లలో హైదరాబాద్ తరహాలో ఇందిరమ్మ టవర్లు

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు



హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో ఈ దీపావళి వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే గృహప్రవేశాలు పూర్తిచేసుకున్న 2,21,500 ఇళ్లలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకోవాలని కోరారు. పేదల ఇళ్లలో వెలిగే ప్రతి దీపం ప్రభుత్వ సంకల్పానికి ప్రతీక కావాలన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు 2.21 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని, మరో 1.90 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు.

నాలుగు నగరాల్లో ఇందిరమ్మ టవర్లు

హైదరాబాద్ తరహాలో నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ కార్పొరేషన్లలో జీ+5 విధానంలో ఇందిరమ్మ టవర్లు నిర్మించనున్నట్లు మంత్రి ప్రకటించారు. వీటి నిర్మాణానికి సంబంధించి దీపావళిలోగా నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్లలో వచ్చే ఏడాది బోనాల వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.

రూ.40 వేల కోట్లతో ఇళ్ల నిర్మాణం

రాష్ట్రవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయబోమని మంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రతి సోమవారం నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లతోపాటు హైదరాబాద్ కూర్ ఏరియాలో లక్ష ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

దీపావళి రోజున ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గృహప్రవేశాలు పూర్తయిన ఇళ్లకు వెళ్లి లబ్ధిదారుల ఆనందంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పొంగులేటి ఆవిష్కరించారు. నగరాలు, పట్టణాలు, గ్రామాలు, మారుమూల తండాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని పేర్కొన్నారు.

శేరిలింగంపల్లిలో ప్రభుత్వ భూమిపై కబ్జా యత్నం!



హైదరాబాద్, నేటిధాత్రి:

శేరిలింగంపల్లిలో 4 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమిని బహిరంగంగా ఆక్రమిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఈ ఆక్రమణల వెనుక మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఉన్నారని స్థానికులు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు.

రూ.31 కోట్లతో అభివృద్ధికి ప్రతిపాదనలు

2012 నుంచి 2021 వరకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో ఈ భూమికి సంబంధించిన వివరాలు తనకు తెలుసన్నారు. 2013లో ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా శేరిలింగంపల్లిలోని 4 ఎకరాల 13 గుంటల భూమిలో టీచర్స్ కెపాసిటీ బిల్డింగ్ సెంటర్‌తోపాటు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇందుకోసం రూ.31 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రతిపాదనల పత్రాలు తన వద్ద ఉన్నాయని వెల్లడించారు.

16 అంతస్తుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రతిపాదన

గతంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధీనంలో ఉన్న ఈ భూమిని వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థకు బదలాయించారని తెలిపారు. 2016లో అక్కడ 16 అంతస్తుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన పత్రాలు, సమీక్షా సమావేశాల వివరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

కబ్జాకు సహకరించాలని కోరారు

తాను గురుకులాల కార్యదర్శిగా ఉన్న సమయంలో ఎంపీ బలరాం నాయక్ తనను కలిసి భూమి ఆక్రమణకు సహకరించాలని కోరినట్లు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. అయితే తాను అందుకు అంగీకరించలేదన్నారు. ప్రస్తుతం అక్కడ గుడిసెలు వేసుకున్న వారికి బలరాం నాయక్ డబ్బులు ఇస్తున్నారని కూడా ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతోపాటు దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ!



హైదరాబాద్, నేటిధాత్రి:

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. బుధవారం బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో నిర్వహించిన ఫిక్కీ శతాబ్ది వేడుకలు, తెలంగాణ డీప్‌టెక్ నాయకత్వ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా సామాన్యులకు ఉపయోగపడే ఉత్పత్తులుగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

డీప్‌టెక్ అభివృద్ధికి హైదరాబాద్‌లో అపార అవకాశాలు

సాఫ్ట్‌వేర్, ఔషధ, జీవసాంకేతిక, అంతరిక్ష రంగాల సమన్వయంతో హైదరాబాద్ డీప్‌టెక్ అభివృద్ధికి కేంద్రంగా ఎదిగే అవకాశాలున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పరిశ్రమలు, పరిశోధకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యువత ప్రారంభించే నూతన సంస్థలకు ఉమ్మడి పరీక్షా కేంద్రాలు, సులభతర ధ్రువీకరణ విధానాలు అందుబాటులోకి తేవాలని అన్నారు. విజయవంతమైన ప్రయోగాలను విస్తృతంగా అమలు చేయాలని, పునరుత్పాదక విద్యుత్, విద్యుత్ నిల్వ, స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించాలని తెలిపారు.

ప్రజలకు అందుబాటు ధరల్లో సాంకేతిక ఉత్పత్తులు

వైద్యరంగంలో వ్యాధులను ముందుగానే గుర్తించే ఆధునిక పరికరాలు అభివృద్ధి చేయాలని, రైతులకు తక్కువ ఖర్చుతో ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఉత్పత్తుల రూపకల్పన దశ నుంచే సామాన్యులకు అందుబాటు ధరలను దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. డీప్‌టెక్ రంగం యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకతను పెంచాలని ఆకాంక్షించారు. ఆవిష్కరణల ఫలితాలు ప్రజల ఆదాయాల పెరుగుదల, మెరుగైన ప్రభుత్వ సేవలు, ఉపాధి అవకాశాల రూపంలో కనిపించాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భారతీయ ఆలోచనలు, ఆవిష్కరణలు ప్రపంచస్థాయి పారిశ్రామిక సంస్థలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

కరువు కార్యాచరణ ఏదీ?



హైదరాబాద్, నేటిధాత్రి:

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై ఒత్తిడి పెరుగుతుండటంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అంశాన్ని తెరపైకి తెస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం మూడు నెలలు వృథా చేశారని, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) లేకుండానే చర్చలకు వెళ్లడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇదంతా కాలయాపన కోసమేనని ఆరోపించారు. ముంపు పరిహారానికి మహారాష్ట్ర జాయింట్ అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తామనడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే వినియోగించాలి

కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద 20 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పటికీ ప్రభుత్వం నీటిని ఎత్తిపోయడం లేదని జీవన్‌రెడ్డి మండిపడ్డారు. ఒక్క టీఎంసీ నీటిని ఎత్తిపోయగలిగే అవకాశం ఉన్నా స్పందించడం లేదన్నారు. తాత్కాలికంగా కాఫర్ డ్యామ్ నిర్మించి నీటిని వినియోగించుకోవాలని, ఇది శాశ్వత మరమ్మతులకు అడ్డంకి కాదని పేర్కొన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు గోదావరిపై, మేడిగడ్డ ప్రాణహితపై ఉన్నాయని, కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసినా మిగతా రెండు బ్యారేజీలకు నష్టం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. సుమారు 150 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నీడబ్ల్యూపీఆర్ఎన్ నివేదికను వక్కనపెట్టారని విమర్శించారు.

కరువు కార్యాచరణ ఏదీ?

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కరువును ఎదుర్కొనే కార్యాచరణను ప్రభుత్వం సిద్ధం చేయలేదని జీవన్‌రెడ్డి ఆరోపించారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా సాయం ఏమైందని ప్రశ్నించారు. ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఉన్నవారికి రూ. 12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలను నియంత్రించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. యాసంగి పంట సాగు, రైతు భరోసాపై స్పష్టత ఇవ్వాలని కోరారు. కరువు సమయంలో రైతులు, రైతు కూలీలు సహా అన్ని వర్గాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

152 మీటర్ల వద్ద తుమ్మిడిహట్టికి శంకుస్థాపన చేయాలి

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు విషయంలో కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్టుపై అనుసరించిన వ్యూహాన్ని తెలంగాణ కూడా అనుసరించాలని జీవన్‌రెడ్డి సూచించారు. 152 మీటర్ల వద్ద శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాలని, అనంతరం కుదిరే ఒప్పందానికి అనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వెంటనే తుమ్మిడిహట్టి పనులు ప్రారంభించి ఉంటే ఇప్పటికి పూర్తయ్యేవని వ్యాఖ్యానించారు. కేసీఆర్ మూడేళ్లలో కాళేశ్వరం నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్లలో మేడిగడ్డ రెండు పిల్లర్ల మరమ్మతులు కూడా చేయించలేకపోయిందని విమర్శించారు. సీఎంకు నీటి ఎత్తిపోతల కంటే ఆర్ఆర్ ట్యాక్స్‌పైనే ఎక్కువ శ్రద్ధ ఉందని ఆరోపించారు.

మియాపూర్ భూములు పేదలకే.. అమరవీరులకూ ఇండ్లివ్వాలి!



హైదరాబాద్, నేటిధాత్రి:

మియాపూర్‌లో సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వానికి దక్కిన 550 ఎకరాల భూములను విక్రయించకుండా ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆ భూముల్లో 200 ఎకరాలు పేదలకు ఇళ్ల నిర్మాణానికి, 100 ఎకరాలు తెలంగాణ అమరవీరులకు, మరో 100 ఎకరాలు ఉద్యమకారులకు కేటాయించాలని సూచించారు. మిగిలిన భూముల్లో పాఠశాలలు, కళాశాలలు నిర్మించాలని కోరారు. అమరవీరులకు ఎక్కడో ఎర్రవల్లిలో కాకుండా మియాపూర్‌లోనే ఇళ్లు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మియాపూర్ భూముల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయపోరాటం చేసి 550 ఎకరాలను కాపాడిందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఆ భూములు ప్రభుత్వానివేనని తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వాటిని విక్రయిస్తామని ప్రకటించడం సరికాదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా హైదరాబాద్‌లో ఒక్క నిర్మాణమైనా చేపట్టిందా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ లక్షలాది డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించారని పేర్కొన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, ప్రభుత్వ భూములను ప్రజల అవసరాలకు వినియోగించాలని స్పష్టం చేశారు.

'హిల్ట్' పాలసీలో భాగస్వాములైతే ఇబ్బందులే

హైదరాబాద్ పారిశ్రామిక భూముల బదలాయింపు విధానం (హిల్ట్) పేరుతో జరుగుతున్న వ్యవహారాల్లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావద్దని కేటీఆర్ హెచ్చరించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఈ భూముల వ్యవహారాలపై సమీక్షించి చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఏడాదిలోపు తిరిగి వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ప్రవళిక మృతికి సంతాపం.. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



పరకాల,నేటిధాత్రి:

మణుగూరు డిపో ఉద్యోగిని ప్రవళిక అకాల మరణం పట్ల పరకాల ఆర్టీసీ డిపో గేటు ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ కూటమి,ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ నాయకులు సంయుక్తంగా సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ మహిళలందరికీ ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందించాలని,ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని,ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ డిపో అధ్యక్షుడు లొడియా గోవర్ధన్ నాయక్,మంద శ్రీనివాస్,బి.డి.స్వామి,ఎన్ఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆహా శ్రీను,డిపో అధ్యక్షుడు ప్రభాకర్,కార్యదర్శి రఘువీర్,ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ కమిటీ నాయకులు,వివిధ యూనియన్ల నాయకులు,మహిళా కండక్టర్లు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999